ప్రముఖ సినీ పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

ప్రతి యింటా, ప్రతి వ్యక్తీ సకుటుంబసమేతంగా చూడవలసిన చిత్రం...
పెత్తందార్లు

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

ఉదయం ★★★ విజయవాడ మంగళవారం 12—5—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 41 6 పుటలు 12 పైసలు

రాష్ట్రపతిగా శ్రీ వి.వి. గిరి ఎన్నిక సక్రమమే: సుప్రీంకోర్టు ఏకగ్రీవ తీర్పు

రామిరెడ్డి, ఘనీదార్ ప్రభృతుల నాలుగు దరఖాస్తులు కొట్టివేత

వేసవి సెలవుల అనంతరం కోర్టు తీర్పు సమగ్రంగా ప్రకటన: న్యాయమూర్తి సిక్రీ వెల్లడి

న్యూఢిల్లీ, మే 11 :

భారత రాష్ట్రపతిగా శ్రీ వరాహగిరి వెంకటగిరిఎన్నిక సక్రమమేనని సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

శ్రీ గిరి ఎన్నిక దావాను విచారించిన అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఏకగ్రీవంగా ఈ నిర్ణయానికి వచ్చింది.

వేసవి సెలవుల అనంతరం జులై 20న సుప్రీంకోర్టు తిరిగి సమావేశమైనప్పుడు, కారణాలు వివరిస్తూ సమగ్రమైన తీర్పును ప్రకటించగలమని ధర్మాసనం అధ్యక్షుడు న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎం. సిక్రీ తెలియజేశారు.

"దేశ ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా తన తీర్పును ప్రకటించడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం నేడు ప్రత్యేక సమావేశం జరిపింది.

కార్మిక నాయకుడు, జాతీయ నాయకుడు, అయిన శ్రీ గిరి, రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల సమయంలో రాజకీయ మోసపు వేద్దతులను, అసంగతమైన పలుకుబడిని, అనితి పద్ధతులనూ అనుసరించారనీ ఆరోపిస్తూ దాఖలయిన నాలుగు దరఖాస్తులను న్యాయమూర్తి సిక్రీ నాయకత్వాన గల ధర్మాసనం విచారించింది.

రాష్ట్రపతి ఎన్నికకు దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేయడం, దానిని న్యాయస్థానం విచారించడం, రాష్ట్రపతి స్వయంగా న్యాయస్థానానికి హాజరై సాక్ష్యం చెప్పడం చరిత్రాత్మకమైన సంఘటనలుగా భావించడం జరిగింది.

అధికార కాంగ్రెస్ పార్టీలో చీలికల సమయంలో భారత రాష్ట్రపతిపదవికి పోటీలో శ్రీ వి.వి. గిరి ఎన్నికకు దారి తీసిన రాజకీయ ప్రహసనం ఈ తీర్పుతో ముగిసినట్లేనని అనుకుంటున్నారు.

అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ దావాలో ఏకగ్రీవంగా చేసిన నిర్ణయాన్ని ధర్మాసనం అధ్యక్షుడుగా వున్న న్యాయమూర్తి సిక్రీ నాలుగుసార్లు ప్రకటించారు. ఆయన తన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు"దరఖాస్తు కొట్టి వేయబడింది. కేసుకు సంబంధించిన పరిస్థితులలో ఖర్చుల విషయమై ఎలాంటి ఉత్తర్వు వుండదు. కారణాలు తర్వాత తెలుపబడతాయి."

ధర్మాసనం నాలుగు దరఖాస్తులను విచారించింది. మొదట అసలు అయిదు దరఖాస్తులు దాఖలైనాయి. ఇందులో రెండవ దరఖాస్తును విచారణ సమయంలోనే ఉపసంహరించుకున్నారు.

శ్రీ గిరి ఎన్నిక చెల్లనేరదంటూ వచ్చిన దరఖాస్తులను కొట్టివేయడానికి గల కారణాలను పేర్కొంటూ ధర్మాసనం తన పూర్తి తీర్పును సుప్రీం కోర్టు వేసవి సెలవుల అనంతరం జులై 20 న సమావేశమైనప్పుడు ప్రకటిస్తారు. సుప్రీం కోర్టుకు వేసవి సెలవులు నేడే ప్రారంభమైనాయి.

అందరూ ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్న తీర్పును ప్రకటించడం కోసం అయిదుగురు న్యాయమూర్తులు న్యాయస్థానములో మూడో నంబరు గదినుంచి క్రిక్కిరిసి వున్న హాలులోనికి ఒక నిముషం ఆలస్యంగా వచ్చారు.అయితే జనంలోని ఉత్కంఠతను తొలగించడానికి వారికి అయిదంటే అయిదు నిముషాల వ్యవధి మాత్రమే పట్టింది.

న్యాయమూర్తులు తమ ఆసనాలను స్వీకరించిన వెంటనే న్యాయమూర్తి సిక్రీ వాది, ప్రతివాది న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ తామందరం (అయిదుగురు న్యాయమూర్తులు) ఒకే నిర్ణయానికి వచ్చినందువల్ల, ఇప్పుడు లాంచన ప్రాయంగా తీర్పును ప్రకటించి, కారణాలను న్యాయస్థానం సమావేశాలు పునః ప్రారంభమైనప్పుడు ఇవ్వడం దేశ ప్రయోజనాల దృష్ట్యా, కేసులోని రెండు పక్షాల ప్రయోజనాల దృష్ట్యా మంచిదని తాము భావించామని అన్నారు.

ఆ తర్వాత ఆయన వరుసగా ఒకటవమూడవ నాల్గవ, అయిదవ దరఖాస్తులపై తమ తీర్పును చదివారు. ఒకటో దరఖాస్తు శ్రీనివ కృపాల్‌సింగ్, రెండవ మూడవ దరఖాస్తును డాక్టర్ పూల్‌సింగ్, నాల్గవ దరఖాస్తును శ్రీ ఎన్. శ్రీరామరెడ్డి ప్రభృతులు అయిదవ



దరఖాస్తును శ్రీ అప్పర్లీ ఘనీదర్ చేశారు. రెండవ దరఖాస్తును, దాని ప్రతిపాదకుడయిన శ్రీ చరన్‌లాల్ సాహు విచారణ సమయంలోనే ఉప సంహరించుకున్నారు.

న్యాయమూర్తులు తీర్పును చదివిన సమయంలో శ్రీ దాల్, శ్రీ శ్రీరామరెడ్డి న్యాయస్థానంలో లేరు. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మైసూరు రాష్ట్రం పర్యటనలో ఉన్నారు

దావాను విచారించిన ధర్మాసనంలో న్యాయమూర్తి సిక్రీతోపాటు, న్యాయమూర్తులు జె.ఎం. షెలాత్, వి. భార్గవ, బి.కె. మిట్టర్, వైద్యలింగంగార్లు ఉన్నారు.

కోర్టువారి తీర్పు ప్రకటన జరగగానే శ్రీ వి. వి. గిరి తరపు న్యాయ వాదులలో ఒకరైన శ్రీ మోహన్‌కుమార మంగళం లేవి తమ కక్షిదారునికి ఖర్చులను మంజూరు చేయాలని కోరారు.

తాము ఈ సమస్యను చాలా శ్రద్ధతో పరిశీలించామని న్యాయమూర్తి సిక్రీ జవాబిచ్చారు. పూర్తి తీర్పును విన్నప్పుడు, ఖర్చులను మంజూరు చేయక పోవడానికితాము చెప్పిన కారణాలను న్యాయవాది మెచ్చుకో గలరని కూడా ఆయన అన్నారు.

న్యాయమూర్తులు హాలులో నుంచి లేచి వెళ్లిపోగానే ప్రేక్షకుల వేపు నుంచి ఒకరు పత్రికా విలేఖరుల దగ్గరకు పరుగెత్తుకొని వచ్చి భారత ప్రజలు ఏ వార్తకో సమయితే ఎదురు చూస్తున్నారో ఆ శుభ వార్తను వారికితెలియజేసేఅవకాశంమీకు లభించినందుకు

(మిగత 4 వ పేజీలో

రాష్ట్రపతికి ప్రధాని అభినందన

న్యూఢిల్లీ, మే 11 : రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ఎన్నిక సక్రమేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దక్షిణాదిలో పర్యటిస్తున్న శ్రీ గిరికి టెలిఫోన్‌ద్వారా తన అభినందనలను తెలియ జేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి వేటి ఉదయం ఫోనులో శ్రీ గిరితో మాట్లాడినప్పుడు శ్రీ గిరి సింగళూరులో ఉన్నారు.

రాష్ట్రపతి తన ప్రస్తుత పర్యటనను పూర్తి చేసుకొని ఈ నెలాఖరులో న్యూఢిల్లీకి తిరిగి రావలసి వున్నది.

మంగళూరు నుంచి పి. టి. ఐ. విలేఖరి ఇలా తెలియ జేస్తున్నాడు: ప్రధాని అభినందనలను రాష్ట్రపతి స్వీకరించారు. మీ అభినందనలకు నేనూ, నా భార్య ఎంతో సంతోషిస్తున్నాము. మీకు మాకృతజ్ఞతలు.అది (కేసు) ఒక అనవసరమైన వ్యధ..ఇప్పుడు నా కెంతో సంతోషంగా ఉన్నది. ఈ వార్తకు (తీర్పు వార్త) మీరెంతో హర్షించగలరని నాకు గట్టి నమ్మకంఅని రాష్ట్రపతి ఫోనులో సమాధానం ఇచ్చారు.

చెప్పేదేమీ లేదు రాష్ట్రపతి వ్యాఖ్య

మంగుళూరు, మే 11 : సుప్రీంకోర్టు తీర్పుపై మీ అభిప్రాయ మేమిటని విలేఖర్లు అడుగగా చెప్పేదిదేమీ లేదని రాష్ట్రపతి జవాబిచ్చారు.

సుబ్రహ్మణ్యం హర్షం

మద్రాసు, మే 11: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఎన్నిక సవ్యమేనని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపట్ల కొత్త కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం హర్షం ప్రకటించారు.

ఇది చాలా సంతోషకరమైన వార్త. అనుమానాలు వచ్చిన దృష్ట్యా, దేశంలోని సరిఅయిన న్యాయస్థానం ఈ వ్యవహారాన్ని

మిగత 4 వ పేజీలో

సుప్రీంకోర్టు తీర్పు: రాజ్యసభలో హర్షం

న్యూఢిల్లీ, మే 11 : భారత రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ఎన్నికను ఖరారుచేస్తూ, సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచి ఏకగ్రీవంగా యిచ్చిన తీర్పుపై నేడు రాజ్యసభలో సంతోషనందాలు వెల్లివిరిశాయి.

ప్రశ్నోత్తరాల సమయం అయిన వెంటనే శ్రీ మోహన్ ధారియా (కొత్త కాంగ్రెస్) సుప్రీం కోర్టు తీర్పును సభ దృష్టికి తీసుకురాగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా శ్రీ గిరిని అభినందిస్తూ, మితవాద అభివృద్ధి నిరోధకులు పరాజయం పొందారని పేర్కొన్నారు.

సభలోనే గాక, దేశమంతటా గల ప్రగతిశీల శక్తులకు యిది రాజకీయ, నైతిక విజయమని శ్రీ గుప్తా అన్నప్పుడు హర్షధ్వానాలు



కృష్ణానదినుంచి సరాసరి నీరు తీసుకొని విజయవాడకు సప్లయిచేసే పంపింగ్ కేంద్రం గొట్టాలకు నీరు అందకుండా నది ప్రవాహం బాగా లోతట్టుకు పోయిన దృశ్యం. విజయవాడలో ప్రస్తుత నీటిఎద్దడికి ఇది ఒక ప్రధానకారణం

పర్యవేక్షకుల సమ్మె ఫలితంగా పరీక్షలకు ఆటంకం

లక్నో, మే 11: పరీక్షల పర్యవేక్షక అధికారులు లేనందువల్ల నేటి ఉదయం లక్నో విశ్వవిద్యాలయం పరీక్షలు జరగలేదని ఉపాధ్యాయుల సంఘ ప్రతినిధిద్వారా తెలియవచ్చింది.

న్యాయశాస్త్రం చదువుతున్న విద్యార్థి ఒకరు పరీక్ష వ్రాస్తున్న హాలులో పరీక్షల పర్యవేక్షక అధికారిగా వున్నఅధ్యాపకుని పై చేయి చేసుకొనడంతో, పర్యవేక్షకులుగా వెళ్ళరాదని ఉపాధ్యాయుల, సంఘం గత శనివారం సమావేశమై తీర్మానించింది.

నేడు వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులకు14 పరీక్షలు జరగవలసి వున్నది. 350 మంది అధ్యాపకులలో 200 మంది పర్యవేక్షక అధికారులుగా హాజరు కావలసి వున్నది.

"భారత్‌ను అగ్రూ నిందించ లేదు"

అమెరికా ప్రభుత్వం వివరణపై లోక్‌సభలో విదేశ వ్యవహారాల మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 11 :

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ స్పయిరో అగ్నూ "భారత్ సార్వభౌమ్య పతివత్తిని గురించి గాని, ఒక వైఖరి అవలంబించడంలో, లేదా ఒకచర్యగైకొనడంలో భారత్ స్వాతంత్ర్యం గురించి గాని ఎలాంటి నింద" వేయ లేదని, అమెరికా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసిందని, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీయుతులు ఎస్. ఎం. బెనర్జీ, ఇంద్రజిత్‌గుప్తా (కమ్యూ), జనేశ్వరమిశ్రా (ఎస్. ఎస్. పి) సి.కె. చక్రపాణి (మార్క్సిస్టు) సీతారామ్ కేసరి, "అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్ష పదవిలో ఉన్న భారత దేశం, సోవియట్ ప్రాతికూల్యం కారణంగా కంబోడియా విషయంలో ఎలాంటి చర్య గైకొనడం లేదంటూ అమెరికా ఉపాధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై అమెరికాకు భారత్ తెలిపిన నిరసన గురించి ప్రతిపాదించిన సావధాన నోటీసుకు శ్రీ దినేష్‌సింగ్ బదులు చెప్పారు

వాషింగ్టన్‌లో భారత దౌత్య వ్యవహార్త ద్వారా భారత్ నిరసనను అమెరికాకు తెలియజేయడం జరిగిందని, న్యూఢిల్లీలో అమెరికా రాయబారిని పిలిపించి భారత్ అసంతుష్టిని ఆయనకు తెలియజేయడం జరిగిందని,

ఆ తర్వాత అమెరికా వివరణ అందిందని, శ్రీ దినేష్‌సింగ్ అన్నారు:

కంబోడియాలో అమెరికా సాయుధ జోక్యాన్ని భారత్ బలపరుస్తుందని అమెరికా అనుకొనడానికి వీలులేదని, విదేశీ వ్యవహారాల మంత్రి అన్నారు.

చెలరేగాయి.

లోక్ సభలో

లోక్‌సభలో కమ్యూనిస్టు (మిత) సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ రాష్ట్రపతి శ్రీ గిరిని అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పు అభివృద్ధి నిరోధక శక్తులకుఅసజయంగా;;వర్ణించారు.

వీరేంద్రపాటిల్

ఉత్తర కనరా జిల్లాలో రాష్ట్రపతి వెంట పర్యటిస్తున్న మైసూరుముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ శ్రీ గిరికి తన అభినందనలను తెలియ జేశారు.

ఢిల్లీ నుంచి ధర్మస్థలానికి సమాచారం రావడానికి తాము ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశామని శ్రీ పాటిల్ పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

సుప్రీంకోర్టు తీర్పు వార్తను శ్రీ శంకర గిరి రాష్ట్రపతికి అంద జేశారన్నారు.

మహారాష్ట్ర అల్లర్లు దిగ్భ్రాంతికరం

లోక్‌సభలో చవాన్ ప్రకటన: కిల్లోల్లాలో మృతుల, గాయపడిన వారి సంఖ్యల వివరణ

న్యూఢిల్లీ, మే 11 : మహారాష్ట్రలో జరిగిన "అప్రతిష్టాకరమైన సంఘటనల పట్ల దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభలో "తీవ్ర దిగ్భ్రాంతిని, వ్యక్తం చేస్తూ, ఈ సంఘటనలు సిగ్గుచేటైనవని పేర్కొన్నారు. ఈ మాటలు అంటున్నప్పుడు ఆయన గొంతు ఆవేశంతో పూడిపోయింది.

అంతకుముందు ఆయన భివాండి, జలగావ్, కొలాబా జిల్లాలలో మత కల్లోలాలకు సంబంధించిన వివరాలను సభకు తెలియజేశారు.

ఇక్కడ జరిగిన సంఘటనలపట్ల తమకు గలిగిన దిగ్భ్రాంతిని, సిగ్గును వ్యక్తంచేయడానికి మాటలు చాలడంలేదని ఆయన పేర్కొన్నారు.

జలగావ్‌లో జరిగిన కొట్లాటల కారణంగా 34 మంది మృతిచెందినట్లు అధికారుల లెక్కలు తెలుపుతున్నప్పటికీ, ఈ సంఖ్య 41కి పెరుగవచ్చునని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

భివాండీలో పోలీసుకాల్పుల వల్ల గాయపడిన ఆరుగురితో సహా మొత్తం 43 మంది హతులైనారు. కొలాబాజిల్లా మహాద్‌లో తొమ్మిదిమంది గాయపడ్డారు. వీరిలో అయిదుగురు పోలీసు కాల్పులవల్ల గాయపడ్డారు.

కల్లోలిత ప్రాంతాలలో పోలీసుల నియోగానికి, పునరావాస చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు శ్రీ చవాన్ ప్రకటించారు.

భివాండీలో 278 మంది వ్యక్తులుగాయపడ్డారు. ఇక్కడ 50 లక్షల రూపాయల విలువయిన ఆస్తి ధ్వంసం చేయబడడమో, దెబ్బతినడమో జరిగినట్లు తాత్కాలికంగా అంచనా వేయబడింది భివాండీలో 706 మంది వ్యక్తులు అరెస్టయినారు. వారిలో 176 మంది ప్రత్యేకమైన ఆలోచనలపై అరెస్టయినారు.

జలగావ్‌లో 48 మంది గాయపడ్డారని శ్రీ చవాన్ తెలిపారు.

ఉపాధ్యాయుల బకాయిలు

ప్రభుత్వానికి శ్రీ జి. సి. కృష్ణా వు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11 : రాష్ట్రంలోని విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బకాయిల చెల్లింపునకు రు 175 లక్షలు మంజూరు చేశామని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీపీ.వి. నరసింహారావు ప్రకటన చేసిన తరువాత ఇప్పటివరకుకూడా ఆ బకాయిలు చెల్లించలేదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్, కడపజిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ జి. సి. కృష్ణారావు నేడొక ప్రకటన చేశారు.

ఈ బకాయిల చెల్లింపు విషయమై శాసన సభలో ప్రభుత్వం ప్రకటన చేసి నాలుగుమాసాలు కావస్తున్నా ఇంతవరకు ఆ డబ్బు చెల్లించక పోవడంవల్ల ఉపాధ్యాయులలో శీఘ్రసంతృప్తి ప్రబలుతున్నదని శ్రీకృష్ణారావు వివరించారు.

ఈ మేరకు ఆధారంగా ఉపాధ్యాయుల బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోతే జూన్ మాసములో తిరిగి ఉపాధ్యాయులు ఆందోళన కార్యక్రమాన్ని చేబట్టవలసి వస్తుందని ఆయన ఈ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు

పేపరు మిల్లు పనివారి సమ్మె

రాజమండ్రిలో

రాజమండ్రి, మే 11 : ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్‌కు సంబంధించిన మూడు వేలమంది పనివారు, ఆరువందల మంది సిబ్బంది నేడు నిరవధిక సమ్మె ప్రారంభించారు. వేతనాలు పునర్వ్యవస్థీకరించాలని, అద్దె అలవెన్సు వగైరాలు కావాలని వారు కోరుతున్నారు.

మూడు కార్మిక సంఘాలు సిబ్బంది సంఘం సంయుక్తంగా ఈ సమ్మె జరుపుతున్నాయి.

గత వారం హైదరాబాద్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆధ్వర్యాన జరిగిన ముఖాముఖి సమాలోచనలు విఫలమైన ఫలితంగా ఈ సమ్మె ప్రారంభమైంది.

ఈ సమ్మె ఫలితంగా పేపరు మిల్లునుంచి పట్టణం ఉత్తర భాగానికి జరిగే మంచి నీటి సప్లయికికూడా ఆటంకం కలిగింది. నాలుగు వార్డులలో నివసించేవారికి కష్టాలు తెచ్చింది. (స్వ.వి.)

రానా జిల్లా కాసర్వాడలి గ్రామంలో అల్లర్లు: ఒకని మృతి

గుంపును చెదరగొట్టేందుకు పోలీసు కాల్పులు

బొంబాయి, మే 11 :

రానా జిల్లాలోని కాసర్వాడలి గ్రామంలో దాడిచేసి రెండు ఇండ్లకు, ఒకగడ్డివాముకు నిప్పుపెట్టిన 125 మంది గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు చేటి తెల్లవారు ఝామున కాల్పులు జరిపినట్టు ఇక్కడకు అందిన పోలీసు వార్తలద్వారా తెలియవచ్చింది.

పోలీసు కాల్పులలో ఎవరైనా మరణించినదీ లేక గాయపడినదీ ఇంకా తెలియలేదు. గుంపు జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి థానా ఆసుపత్రిలో మరణించాడు.

ప్రజాసమితి వంతులవారి సత్యాగ్రహాలు

పెద్ద చోట్ల ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11 : తెలంగాణాలోని వివిధ ప్రాంతాలలో మొన్నటినుంచి వంతులవారి సత్యాగ్రహ శిబిరాలను తెలంగాణా ప్రజాసమితివారు నెలకొల్పారు. ఒక్కొక్క శిబిరంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున నిరశన దీక్ష కొనసాగిస్తున్నారు.

ఈ విషయాన్ని తెలంగాణా ప్రజాసమితి ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేసింది.

వరంగల్లులో, వరంగల్లు కోట, ముత్రపు జాహి రోడ్డు, పాపయ్యపేట, హనుమకొండ, వడ్డేపల్లిలో మొత్తము అయిదు శిబిరాలు ఏర్పరచారు. వీనిలో పెద్దలతోపాటుకాలేజి, హైస్కూలు విద్యార్థులుకూడా ఈ నిరశన దీక్షలలో పాల్గొంటున్నారు.

హైదరాబాద్ నగరంలో పది శిబిరాలు నెలకొల్పారు. కైరతాబాద్‌లో, మునిసిపల్ కార్పొరేషన్ వార్డుల సర్కిల్‌లో శ్రీయుతులు ఎస్.ఎం. జయరాం, డి. ఆర్. వినోద్ దీక్ష పూనారు.

జనస్థాన్‌పూర్, ఖైరా, అడికమెట్, హిమాయత్‌నగర్, ముషీరాబాద్, సుల్తాన్‌బజార్ ప్రాంతాలలో శిబిరాలు నడిపిస్తున్నాయి.

—:o:—

శాసనమండలిలో కృష్ణా స్థానిక సంస్థల స్థానానికి సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి

విజయవాడ, మే 11: కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గము నుండి శాసన మండలికి అభ్యర్థిగా శ్రీ ఎస్. వి. ఆర్. తోట నరసింహారావుగారిని బలపరుచుటకు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘము (సంస్థ కాంగ్రెసు) తీర్మానించడమైనది.

లోకోరన్నింగ్ సిబ్బంది సమ్మె

మద్రాసులో రైళ్ళ రాకపోకలకు ఆటంకం

రెండవ రోజు పరిస్థితి :

మద్రాసు, మే 11: లోకోరన్నింగ్‌సిబ్బంది రెండవరోజుకూడా భారీఎత్తున పనికి హాజరు కానందున దక్షిణరైల్వేవారి రైలు సర్వీసులకు అంతరాయం కొనసాగింది.

మద్రాసు సెంట్రలు నుంచి దూరప్రాంతాలకు బయలుదేరే అయిదు ఎక్స్‌ప్రెస్‌రైళ్ళను రద్దు చేశారు.

మద్రాసు—బొంబాయిజనతా,బొంబాయికి సెలవులసందర్భంగా ప్రత్యేక రైలు, మద్రాసు—తిరుపతి ఎక్స్‌ప్రెసు, దివెన్టు కోస్టుఎక్స్‌ప్రెస్, మద్రాసు—బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రైళ్ళను రద్దుచేశారు. నీలగిరి ఎక్స్‌ప్రెస్‌నుకూడా రద్దు చేయవచ్చు. కార్యాలయాలకు వెళ్లేవారికిగల అసౌకర్యాన్ని తగ్గించడానికి సబర్బన్ సర్వీసులలో డీసెల్ యింజనులతో రైళ్ళు నడపాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

మద్రాసు—గుమ్మడిపూండిల మధ్య అన్ని స్టేషనులలోను ఆగుతూ మద్రాసు—హావురా జనతా, మద్రాసు—హావురా ఎక్స్‌ప్రెస్‌లు ప్రయాణం చేసినట్లు రైల్వే వర్తకా ప్రకటన ననుసరించి తెలుస్తున్నది.

కార్యాలయాలకు వెళ్లేవారికోసం మద్రాసు సెంట్రల్—గుమ్మడిపూండిల మధ్య లోకల్ పాసెంజర్ రైలును నడపాలని అధికారులు నిశ్చయించారు.

లోకోరన్నింగ్ సిబ్బంది పనికి హాజరు కాకపోవడం వల్ల యిబ్బందికలిగిన ఆదివారం మద్రాసుసెంట్రల్‌కు చేరవలసిన బండ్లుఆన్ని చేరాయి.

మద్రాసు—బెంగుళూరు ఎక్స్‌ప్రెస్, మద్రాసు—బొంబాయి జనతా, మద్రాసు—మెంగుళూరుమెయిల్‌లు మినహా నిన్నమద్రాసు నుంచి యితర ప్రాంతాలకు వెళ్లే రైళ్ళు అన్ని బయలుదేరి వెళ్ళాయి.

వేసవి సెలవుల దృష్ట్యా దూరప్రాంతాలకు వెళ్లేమెయిలు, ఎక్స్‌ప్రెసు రైళ్ళను సాధ్యమైనన్ని ఎక్కువ నడపాలని రైల్వేవారు భావిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మద్రాసు దాదర్ ఎక్స్‌ప్రెసు, కేరళఎక్స్‌ప్రెసు, మద్రాసు—మెంగుళూరుమెయిలు మద్రాసు—కొచ్చిన్‌మెయిలు, మద్రాసు—బెంగుళూరుమెంయిల్, మద్రాసు—బొంబాయి మెయిల్‌లను నడపదలచారని ఆ పత్రికా ప్రకటన తెలియ జేస్తున్నది.

నెం. 65 లిట్‌క్విజ్ అఫిషియల్ సొల్యూషన్

(1) Ambition (2) Please (3) Sel-fish (4) Choice (5) Charters (6) Language (7) Dreams (8) Emotional (9) Humour (10) Humanity (11) Leisurely (12) Liberties (13) Organisation (14) Sacrifice (15) Strangest (16) Thrust.



ఉత్తరములకు : లిట్ క్విజ్, బొంబాయి-7 వారినుండి పొందవచ్చును



టెండరు నోటీసు

విశాఖపట్నంజిల్లా, భీమునిపట్నంతాలూకా బాకురుపాలెం గ్రామంలో శ్రీ మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు వారికి వుండుకున్న ఎస్. నెం. 62/1 ఎ 36–25 సెంట్లు మెట్ట భూమిలో నరుగుడుతోట వేసుకొని అనుభవించేహక్కు తే 1–7–70 దీ లగాయితు 10 సం.లకు సం. 1కి శ్రీ మాన్సానువారికి వెళ్లించే నిమిత్తముకు సీల్డు టెండరు అప్లికేషనులు కోరబడుచున్న వి. తే 20–5–70 దీ మధ్యాహ్నం 3–00 గంటలవరకు యీ దిగువ సంతకము చేసిన వారికే తీసుకోబడును. టెండరు అప్లికేషనుతోపాటు రు. 500/–లు టెండరు డిపాజిట్ కూడా ప్రతి టెండరరు యీ ఆఫీసులో వెళ్లించవలెను.

సీల్డు టెండర్లు తే 20–5–70 దీ మధ్యాహ్నం 3–30 గంటలకు యీ ఆఫీసులో అప్పటికి బాకీరుగాయున్న టెండర్లు తేదీ వారి అధికారము పొందిన ఏజంట్ల సమక్షమున ఓపెన్ చేయబడును.

యింకను కావలసిన భోగట్టా యున్నూ వివరములున్నూ విజయనగరం కోటలోయున్న ఎం ఎ ఎస్ ఎస్ ఎ ఎస్ ఆఫీసులో తెలుసుకోవచ్చును.

(Sd.) K. S. Tilak
Chief Executive Officer,
M.A.N.S.A.S.
Vijayanagaram 1—5—1970

టెండరు నోటీసు

విశాఖపట్నంజిల్లా, భీమునిపట్నం తా., అప్పవరం గ్రామంలో శ్రీ మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు వారికి వుండుకున్న ఎస్. నెం. 62/1 ఎ 36–25 సెంట్లు మెట్ట భూమిలో నరుగుడుతోట వేసుకొని అనుభవించేహక్కు తే 1–7–70 దీ లగాయితు 10 సం.లకు సం. 1కి శ్రీ మాన్సానువారికి వెళ్లించే నిమిత్తముకు సీల్డు టెండరు అప్లికేషనులు కోరబడుచున్న వి. తే 20–5–70 దీ మధ్యాహ్నం 3–00 గంటలవరకు యీ దిగువ సంతకము చేసిన వారికే తీసుకోబడును. టెండరు అప్లికేషనుతోపాటు రు. 500/–లు టెండరు డిపాజిట్ కూడా ప్రతి టెండరరు యీ ఆఫీసులో వెళ్లించవలెను.

సీల్డు టెండర్లు తే 20–5–70 దీ మధ్యాహ్నం 3–30 గంటలకు యీ ఆఫీసులో అప్పటికి బాకీరుగాయున్న టెండర్లు తేదీ వారి అధికారము పొందిన ఏజంట్ల సమక్షమున ఓపెన్ చేయబడును.

యింకను కావలసిన భోగట్టా యున్నూ వివరములున్నూ విజయనగరం కోటలోయున్న ఎం ఎ ఎస్ ఎస్ ఎ ఎస్ ఆఫీసులో తెలుసుకోవచ్చును.

(Sd.) K. S. Tilak
Chief Executive Officer,
M.A.N.S.A.S.
Vijayanagaram 1—5—1970

దక్షిణ మధ్య రైల్వే వర్క్సు బాంచి

టెండరు నోటీసు నెం. B/W/132/ /3/ /0 71

తేది 1—4—70 నుంచి 31—3—1971 వరకు గల కాలములో ప్రోగు పడునటువంటి కాలిఅంగుళములకు తక్కువ ప్రమాణము గల బొగ్గు బూడిదను, కారీ కాలని బొగ్గును (సిండర్లు)ను కొనుగోలుచేసి, తీసుకొని వెళ్లు పనికొరకు డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్యరైల్వే, విజయవాడవారు సీలు చేసిన టెండర్లను కోరుతున్నారు.

క్రమ సం.	సరిహద్దులు	కాంట్రాక్టు సుమారు విలువ	ధరావతు
		రు.	రు.
1.(VII)	వాడేపల్లిగూడెం (చేరక)నుంచి రాజమండ్రి(చేరి)	32,000	4,000
2.(VIII)	రాజమండ్రి (చేరక) నుంచి జగ్గయ్యపేట (చేరి) పామర్రుకోట (చేరి) నుంచి కాకినాడ పోర్టు(చేరి)	25,000	4,000

టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేదీ... 25—5—70 సా.5గంటలు.
ఒక్కొక్క సెక్షనుకు వేర్వేరుగా ధరావతు డిపాజిటును డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ లేదా చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాదు వారికి చెల్లించుటకు ఆఖరు తేది....
26—5—70 మ. 3గం.
టెండర్లు స్వీకరించు ఆఖరు తేది.... 27—5—70 మ. 3 గం.
టెండర్లు తెరచు తేది.... 27—5—70 మ.3—30గం

టెండరు ఫారము ఒక్కొక్కటికి ఖరీదు రు. 5—00 (ఐదు రూపాయలు మాత్రము) డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ వారికి లేదా దక్షిణ మధ్యరైల్వే మీద గల ఏ స్టేషనుమాస్టరుకుగాని చెల్లించి, రసీదును డివిజనల్ సూపరింటెండెంట్, వర్క్సు, దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ వారికి దాఖలుపర్చి టెండరు ఫారములను పొందవచ్చును. ఏటివి యితరులకు మార్చరాదు) ఎట్టి కారిష్టితులలోనూ టెండరు ఫారముల ఖరీదునుతిరిగి ఇవ్వరు. ఇతర వివరములు టెండరు ఫారములో చూడవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్
విజయవాడ.
Pub 59/70—71

శ్రీ పెనుశిల నరసింహస్వామివారి బ్రహ్మోత్సవములు

నెల్లూరుజిల్లా రాపూరు తాలూకా పెంచలకోనలో, వేంచేసియుండు శ్రీ పెనుశిల నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు 17—5—70 మొదలు 21—5—70 వరకు అతి వైభవముగా జరుగును. 19.5.70 గరుడ సేవ. బ్రహ్మోత్సవ కాలములో నీటి సౌకర్యములు, పారికథల ఏర్పాటుచేయబడును. నెల్లూరు, గూడూరునుండి ప్రత్యేకముగా బస్సులు ఏర్పాటు చేయబడును.

గోనుపల్లి 5—5—70 } ఐ.రాజగోపాలరెడ్డి, బి.ఏ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

ఈ క్రింది నిర్మాణపు పనులుకొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పుడ్ స్టోరేజి డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., శాస్త్రిభవన్, మద్రాసు—6 వారు తేది 23—5—70 వరకు టెండర్లను స్వీకరించెదరు.

1. సవత్‌నగర్ వద్ద పుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అదనపు ఆహారధాన్యపు గిడ్డంగులు ఎస్. హెచ్:—ఒక గారేజి ఒక స్టోరు నిర్మాణము.
అంచనా విలువ:— రు.27,067/–
2. ఈరోడ్‌వద్ద 4,000 టన్నుల కెపాసిటి గల సి. డబ్ల్యు. హెచ్: ఎస్.హెచ్:—ఆఫీసు బ్లాకు, చౌకీదార్ల క్వార్టర్లు. (2 నెంబర్లు) మరియు లేవటరీ బ్లాకు నిర్మాణము.
అంచనా విలువ:—రు.30,732/—

ఒక్కొక్క ఐటమునకు టెండరు ఫారం ఖరీదు రు 5—00 పేర్చుటాక్సు అదనము. ఇతర వివరములకు 6—5—70 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌యందు చూడవచ్చును.

davp. 635(1/7)70

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు; ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం.

విద్యుచ్ఛక్తి వాడకపు బిల్లుల చెల్లింపు విషయమై ప్రకటన

ఈ క్రింద పేర్కొన్న ఎలెక్ట్రిసిటి రెవిన్యూ ఆఫీసుల (శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు) జారీచేక్షనులో వున్న వినియోగదార్లకు 1970 మార్చిలో వాడుకొన్న కరెంటు తాలూకు బిల్లులు 1970 ఏప్రిల్‌లో జారీ చేయబడి 14.5.70వ ఆలోగా సదరు వినియోగదార్లచే చెల్లింపబడవలసి యుండగా సదరు కరెంటు వాడకపు బిల్లులు కొందరు వినియోగదార్లకు జారీ కానట్లు ఈ క్రింది సంతకపువారుని నోటీసుకు వచ్చినది.

విశాఖపట్నం
అనకాపల్లి
విజయనగరం
శ్రీకాకుళం

వినియోగదార్లందరు తమకు సంబంధించిన డిప్యూటీ చీఫ్ అకవుంటు / ఎలెక్ట్రిసిటి రెవిన్యూ ఆఫీసులో విచారించి మరి తమకు తాము చెల్లించవలసిన మొత్తమును తెలుసుకొని ఆ ప్రకారము చెల్లించవలసినదిగా కోరబడుచున్నారు. ఆ ప్రకారము చేయడానికి వీలు లేని పక్షంలో 1970 జనవరి కరెంటు వినియోగపు బిల్లుల నాధారంగా సదరు మొత్తమును మనిఆర్డరు ద్వారా ఆయా డిప్యూటీ చీఫ్ ఎకవుంటు / ఎలెక్ట్రిసిటి రెవిన్యూ ఆఫీసులకు చెల్లింపవలసిందిగా కోరబడుచున్నారు.

పి. వి. బి. కృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ సర్కిల్, వైజాగ్

మహారాష్ట్ర అల్లర్లపై న్యాయ విచారణ

—వి. పి. నాయక్ ప్రకటన

బొంబాయి, మే 11: భివాండి, మహాడ్ జిల్లాలలో యిటీవల తీవ్రమైన లూటీలు అల్లర్లు జరుగుటానికి గల కారణాలపై న్యాయ విచారణ జరుపటానికి మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. పి. మదన్‌ను మహారాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న సాయంత్రం యీ విషయం ప్రకటించారు.

అంతకుముందు ఆయన విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ అల్లర్లపై న్యాయ విచారణ జరిపించటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. న్యాయవిచారణాంశాలను నేడు ప్రకటించగలమని కూడ ఆయన పేర్కొన్నారు.

భివాండి, జలగాం, మహాడ్‌లలో పరిస్థితిని పరిశీలించిన అనంతరం శ్రీ నాయక్ నిన్న బొంబాయికి తిరిగి వచ్చారు. ఈ మూడు ప్రాంతాలలో పరిస్థితి త్వరితంగా మామూలు స్థాయికి చేరుకొంటున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

లీస్ అధికారులపై చర్య

అల్లర్లు జరిగిన సమయంలో పోలీసు అధికారులు కొందరు తమ విధులు నిర్వహించలేదన్న ఆరోపణలు తమకు అందినట్లు శ్రీ నాయక్ చెబుతూ అటువంటి పోలీసు అధికారులపై చర్య తీసుకొనబడుతుందని ప్రకటించారు. ఈ విషయాలపై సీనియర్ పోలీసు అధికారులు త్వరలో దర్యాప్తు ప్రారంభించగలరని ముఖ్యమంత్రి తెలిపారు.

కల్లోలాలకు గురియైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను నిర్వహించటం యిప్పుడు ప్రభుత్వం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య. అల్లరులలో నాశనమైనయిళ్లు నిర్మించటానికై జలగాం, భివాండి పట్టణాలకు ఒక్కొక్కదానికి 5 లక్షలు యివ్వటం జరుగుతుంది. ఇదిగాక ఈ రెండు పట్టణాలలో బాధితులకు ఆహారం వస్త్రాలు సంపిపెట్టటానికై రెండేసిలక్షలు, యిళ్లు నిర్మించుకొనటానికై సబ్సిడీగా రెండేసి లక్షలు మంజూరుచేయనున్నట్లుకూడ శ్రీ నాయక్ ప్రకటించారు.

పోటీ జనసంఘ్ బీహార్ నాయకుని హెచ్చరిక

పాట్నా, మే 11: జనసంఘం పార్టీ నాయకులు వ్యక్తిగత దోరణులను విడనాడకపోతే పోటీ జనసంఘం ఏర్పడగలదని దర్భంగాపార్టీ విభాగపు మాజీ కార్యదర్శి శ్రీ రమాకాంత్ జా నిన్న ఒక ప్రకటనలో హెచ్చరించారు.

జనసంఘ వృద్ధ నాయకులు కార్యకర్తలు కొందరు నిన్న ఒక సమావేశం జరిపారు. కొంతమంది స్వార్థపరులు జనసంఘంను తమ స్వార్థానికి ఉపయోగించుకుని పార్టీని నాశనం చేస్తున్నారని సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించినట్లు ఆ ప్రకటనలో శ్రీ రుూ తెలియజేశారు.

నాయకులు తమ దోరణిని మార్చుకోకపోతే పోటీ పార్టీ ఏర్పాటు తప్పదని తీర్మానంలో హెచ్చరించారు.

ఈజిప్టు స్థావరాలపై ఇజేల్ జెట్‌ల దాడి

టెల్‌అవీవ్, మే 11: సూయజ్ కాలువ ప్రాంతంలోని ఈజిప్టు సైనిక స్థావరాలపై నిన్న 2 గంటల 20 నిముషాల సేపు ఇజ్రేల్ జెట్ విమానాలు దాడి జరిపినట్లు సైనిక ప్రతినిధి ప్రకటించారు.

స్థానిక కాలమానం ప్రకారము ఈ దాడి నిన్న మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైంది. దాడిలో పాల్గొన్న విమానాలన్నీ సురక్షితంగా తిరిగి వచ్చినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

కంబోడియాలో నిక్సన్ చర్యలు: పెక్కుదేశాలలో నిరసన

మాస్కో, మే 11— ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలన్న అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అమెరికా స్వస్తి చెప్పిందని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ ఆరోపించింది.

పెద్ద, చిన్న దేశాలనే తారతమ్యం లేకుండా ఏ దేశపు సరిహద్దులనైనా ఉల్లంఘించడానికి, సార్వభౌమత్వాన్ని మన్నుచేయడానికి అమెరికా వెనుకాడదన్న విషయం మరింత స్పష్టమైనదని, వాషింగ్టన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం ప్రపంచ ప్రజల శాంతికీ, భద్రతకు ప్రమాదకరంగా పరిణమించినదని టాస్ విమర్శించింది.

కంబోడియాపై దాడి చేయడంద్వారా అమెరికన్లు అంతర్జాతీయ పరిస్థితిని మరింత కలుషితం చేశారని, ఉద్రిక్తతను పెంచారని పోలెండ్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వ్లాడిస్లావ్ గోముల్కా మోస్కో ఒకప్రకటనలో ఖండించారు.

కంబోడియాలో అమెరికన్ సేనల ప్రవేశంవల్ల సామ్రాజ్యవాదుల నిజస్వరూపం ప్రపంచ ప్రజలకు ఇప్పుడు కళ్ళకు కట్టినట్లు కనబడిందని ఇండో–చైనాలో ఎంత ప్రాకులాడినా అమెరికాకు నీడ లభించదని, అక్కడి నుంచి అది పైదొంగక తప్పదని ఆయన అన్నారు.

పెకింగ్ రేడియో ప్రకటన

అమెరికాలో యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు పెద్ద ఎత్తున కొనసాగడాన్ని బట్టి అక్కడి యువకులలో విప్లవకర శక్తి వెల్లడైనదని పెకింగ్‌రేడియో పేర్కొన్నది.

అమెరికాప్రజల దౌర్జన్య చర్యల ద్వారా నిక్సన్ ప్రభుత్వం పై పోరాటం కొనసాగించాలని ఈ రేడియో సలహాయిచ్చింది. అమెరికాలోని ఆందోళనకర సంక్షోభానికి, అది విదేశాలలో జరుపుతున్న దురాక్రమణకు సంబంధం కలదని పెకింగ్ రేడియో వ్యాఖ్యానించింది

హనోయ్ విమర్శ

కంబోడియాలోకి అమెరికా సేనలను మరింత హెచ్చు సంఖ్యలో పంపడానికిగాను అమెరికా ప్రజలను ముఖ్య పెట్టడానికి నిక్సన్ ప్రయత్నిస్తున్నారని, మొన్న నిక్సన్ చేసిన ప్రకటన పై హనోయ్ రేడియో వ్యాఖ్యానించింది.

ఇండో–చైనాలో తన దురాక్రమణ నీతిని సమర్థించుకొనడానికి నిక్సన్ ప్రయత్నిస్తున్నారని అన్నది.

కంబోడియాపై దండయాత్ర జరుపడం ద్వారా నిక్సన్ ప్రభుత్వం ఇండో–చైనాలో యుద్ధాన్ని విస్తరింప జేశారుదంటి నట్లు విదితమవుతున్నదని, నిక్సన్ చర్యం ఫలితంగా ఇండో–చైనాలో అమెరికన్లకు నష్టాలు పెరగడమే గాక, శాంతి సాధనా కాశాలు దూరమవుతున్నవని హనోయ్ రేడియో పేర్కొన్నది.

కంబోడియాలో అమెరికా చర్యలను స్రోల్పించడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉతాంట్ ప్రయత్నిస్తున్నారని ఈ రేడియో విమర్శించింది.

ఇండో–చైనా పై అంతర్జాతీయ సమావేశ జరగాలని ఉతాంట్ సూచించడమంటే చట్ట విరుద్ధమైన లాన్‌నాల్ ప్రభుత్వాన్ని గుర్తించమని కోరడమే కాగలదని ఈ రెడియో విమర్శించింది.

వాంపేన్‌లో తన దవుత్యసిబ్బంది స్వదేశానికి తిరిగి రావడానికి కంబోడియా కొత్త ప్రభుత్వం అనుమతించడం లేదని, చైనా ప్రకటించింది. ఉత్తర కొరియా కూడా ఇదే రీతిగా ప్రకటించింది.

సిహనౌక్ ప్రకటన

పారిస్, మే 11: కంబోడియా మాజీ అధినేత నరోదమ్ సిహనౌక్ ఇటీవల ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పరిస్థితులు అనుకూలించినప్పుడు తాను స్వదేశానికి తిరిగి వెళ్ళి అమెరికా వ్యతిరేక పోరాటంలో పాల్గొనగలనని ప్రకటించారు.

పెకింగ్‌లో ఒక ఆస్ట్రేలియా పత్రికేయునికి ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో సిహనౌక్ పై విధంగా చెప్పారు.

సిహనౌక్ ఇలా చెప్పారు: "కంబోడియా సార్వభౌమత్వానికి, తటస్థ విధానానికి అడ్డు రానందున నేను ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ దళాలను కంబోడియా సరిహద్దులో వుండనిచ్చాను. ఈ దళాలు తమ కార్యకలాపాలను దక్షిణ వియత్నాం వైపుకి క్రోసం కొనసాగించాయి గాని మా జోలికి రాలేదు. కాని సైగాన్ ప్రభుత్వం కంబోడియా సరిహద్దులను గుర్తించకపోగా మా భూభాగం కొంత చెందాలని వాదిస్తున్నది. ఇప్పుడు కంబోడియాలో 65 వేల సైగాన్ సైనికులు, అనేక వేలమంది అమెరికాసైనికులు వున్నారు. చైనా, ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియాల సహాయంతో దక్షిణ వియత్నామ్, తదితర ఆగ్నేయాసియా దేశాలు కంబోడియా ప్రజల సామ్రాజ్యవాదులను గెంటి యుగల వన్న నమ్మకం నాకు వున్నది."

మహారాష్ట్రలో అల్లర్లు: 862మంది అరెస్టు

బొంబాయి, మే 11: ఇటీవలి అల్లరులలో భివాండిలో 200 మంది, జలగాంలో 80 మంది, మహాడ్‌లో 9 మంది గాయపడినట్లు మహారాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల వలన తెలుస్తున్నది.

అల్లరుల సందర్భంగా భివాండిలో 700 మంది, జలగాంలో 69 మంది, మహాడ్‌లో 57 మంది అరెస్ట్ అయినట్లుకూడా తెలుస్తున్నది.

ప్రశాంత పరిస్థితి

ఇటీవల అల్లర్లు లూటీలు గృహదహనాలకు గురి అయిన భివాండి, మహాడ్, జలగాం పట్టణాలు నిన్న ప్రశాంతంగా ఉన్నట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలవలన తెలుస్తున్నది.

భివాండిలో ఒకచోట గృహదహనం సంఘటన, చుట్టుపక్కల గ్రామాలలో చిన్న చిన్న సంఘటనలు తప్ప చెప్పుకోదగిన పెద్ద సంఘటనలు జరుగలేదు.

సహకారరంగంలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రోసెసింగ్ వృద్ధి

కేంద్ర సహకారశాఖ వార్షిక నివేదిక విడుదల

న్యూఢిల్లీ, మే 11: వ్యవసాయోత్పత్తులకు సంబంధించి సహకార మార్కెటింగ్, ప్రోసెసింగ్ సంస్థల వ్యాపారం బాగా పెరిగింది. 1967—68 సంవత్సరంలో ఈ సంస్థలు రు. 525 కోట్లు విలువచేసే వ్యవసాయోత్పత్తుల వ్యాపారం చేయగా 1968—69 సంవత్సరంలో ఆ వ్యాపారం రు. 580 కోట్లకు పెరిగింది.

పట్టణ ప్రాంతాలకు వినిమయదారుల సహకార సంస్థలు ఏర్పాటు చేసే కార్యక్రమం ఇప్పుడు 50 వేలకు పైగా జనాభా కల పట్టణాల కన్నింటికి విస్తరింపజేయబడింది. ఈ సహకార సంస్థలు ఇప్పుడు సాలుకి రు. 280 కోట్ల చిల్లర వ్యాపారం చేస్తున్నాయి.

పట్టణాలలోని పరపతి సంస్థలు కూడా శీఘ్రంగా అభివృద్ధి చెందాయి. 1966—67 లో వ్యవసాయేతర పరపతి సంస్థల వద్ద మొత్తం రు. 194 కోట్ల మేరకు డిపాజిట్లు ఉండగా, 1968 జూన్ నాటికి అవి రు. 213.4 కోట్ల మేరకు పెరిగాయి. ఈ సంస్థలు 1966—67 లో రు. 276.1 కోట్ల మేరకు ఋణాలు ఇవ్వగా 1967—68 లో రు. 312.2 కోట్ల మేరకు ఋణాలు ఇచ్చారు.

కేంద్ర ఆహార వ్యవసాయ సహకారాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ క్రింద ఉన్న సహకారశాఖ 1969—70 సంవత్సరానికి సంబంధించి అందజేసిన వార్షిక నివేదిక ఈ వివరాలను పేర్కొంటూ, ఇతర రంగాలలో కూడా గణనీయమైన ప్రగతి కనిపించినట్లు తెలియజేసింది.

సహకార రంగంలో వ్యవసాయోత్పత్తుల ప్రోసెసింగ్ ప్రధానంగా చక్కెర ఫ్యాక్టరీలలో జరుగుతున్నది. దేశంలో ఉత్పత్తి అవుతున్న చక్కెరలో మూడవవంతుకుపైగా చక్కెర సహకార చక్కెర ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అవుతున్నది.

రైతులకు రావలసిన రసాయనిక ఎరువులు మొదలైన సాధన సంపత్తిని సహకార సంస్థలు లభింపజేస్తున్నాయి. 1967—68 లో ఈ సంస్థలు సరఫరా చేసిన ఇలాంటి వస్తువుల విలువ రు. 230 కోట్లు కాగా 1968—69లో రు. 250 కోట్లకుపైగా విలువచేసే వస్తువులను సరఫరా చేశాయి.

దేశంలో ఇప్పుడు ఉపయోగించబడుతున్న రసాయనిక ఎరువులలో దాదాపు 60 శాతం సహకార సంస్థల ద్వారా అందజేయబడినవే

రిజర్వు బ్యాంకు నియమించిన అఖిలభారత వ్యవసాయ పరపతిసహకార సంఘం వ్యవసాయ పరపతి వ్యవస్థను యావత్తు పరిశీలించి వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకు తోడ్పడే విధంగా వివిధ సంస్థలను అభివృద్ధి పరచేందుకు చర్యలను సూచించింది.

చిన్న రైతులకు మరింత సమర్థవంతంగా తోడ్పడేందుకు ప్రయోగాత్మక ప్రాతిపదికపై కొన్ని జిల్లాలను ఎన్నుకుని చిన్న రైతుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలన్న ఈ సంఘం చేసిన ప్రధానమైన సిఫార్సులలో ఒకటి. ఇలాంటి సంస్థలు 45 ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇదివరకే నిశ్చయించుకున్నది. చిన్న రైతుల కార్యక్రమాలకు పెట్టుబడి పెట్టేందుకు ఈ సంస్థలు ఇప్పుడున్న సంస్థలను, ప్రత్యేకించి సహకార సంస్థలను వినియోగించుకుంటాయి.

కేంద్ర పిటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల క్రింద, స్వయం నిర్వహణక ప్రతిపత్తితో గ్రామీణ విద్యుదీకరణ సంస్థ కొటి ఏర్పాటు చేయాలన్న ఈ సంఘం చేసిన మరొక ప్రధానమైన సిఫార్సు.

పట్టణాలలోకూడ నక్సలైట్ ఉద్యమం

మార్క్సిస్ట్, లెనినిస్ట్ పార్టీ ప్రకటన

కలకత్తా, మే 11: తమసాయుధ కర్షక పోరాటం ప్రధానంగా గ్రామాలలోనే అయినప్పటికీ పట్టణాలను బూర్జువాలకు స్థావరాలుకానిచ్చేదిలేదని భారత మార్క్సిస్టు—లెనినిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

బూర్జువాదవుర్జన్యాలస్థానే ఎర్రజండా దవుర్జన్యాలు జరుగగలవనీ, ఇటీవల సంఘటనలవల్ల ప్రజలు తమతో ఉన్నారని ఋజువయిందనీ పేర్కొన్నారు.

ఈ పార్టీ పత్రిక 'దేశ్‌వ్రతి;కార్యాలయంపై యిటీవల దాడి జరిగిన అనంతరం యీ పత్రికను రహస్యంగా పార్టీ కార్యకర్తల కోసం అచ్చువేశారు. ఎక్కడనుంచి యీ పత్రిక వెలువడినదీ తెలియదు. ఈ పత్రికలో పై విషయాలను పేర్కొన్నారు.

తమ పార్టీ ప్రచారణలను బలవంతంగా మూసివేయించినందుకు రెండు వైపుల నుంచి దాడి జరుగగలదని తెలిపారు. పార్టీ ప్రచారణలు యథాతథంగా గెరిల్లా విధానంలో బయటికి రాగలవనీ, దీనితోపాటు వర్గశత్రువుల వినాశనానికి ఉద్యమం కొనసాగగలదనీ తెలిపారు.

తమ ప్రచారణలను బలవంతంగా మూసివేయించినంతలో భారతవిప్లవ వాణిని అణచివేయలేరని పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకు ఇంచుమించు 70 మంది వర్గశత్రువులను నాశనం చేసినట్లు పేర్కొన్నారు. పట్టణాలలో కూడా గెరిల్లా యుద్ధం వ్యాపించిందనీ, ఈ ఉద్యమం అనుకోకుండా వ్యాపించడం అధికారవర్గాలవారికి రివిజనిస్టు కీలుబొమ్మలకు భయం కలుగజేసిందనీ, రాష్ట్రం అంతటా కేంద్ర రిజర్వు పోలీసులను తూర్పు సరిహద్దు రైవుల్‌వద్దలాలను ఏర్పాటు చేశారనీ, కాని ఉద్యమం కొనసాగుతుందనీ పేర్కొన్నారు.

రహస్య రేడియో ప్రసారం

ఈ పార్టీ మే 1వ రాత్రి 10.45 గంటలకు ఒక రహస్య ప్రదేశంనుంచి భారత విమోచన వాణి పేర ఒక రేడియో ప్రసారం చేసినట్లుకూడా ఈ పత్రికలో వెల్లడించారు. అస్థిరంగా ఉన్న ప్రభుత్వంపై దాడి జరపడం ద్వారా స్వార్థపరులనుంచి మాతృభూమిని విముక్తి చేయవలసినదిగా విప్లవవాదులకు ఈ ప్రసారంలో విజ్ఞప్తి చేశారట.

మహారాష్ట్రలో అల్లర్లు: 862మంది అరెస్టు

బొంబాయి, మే 11: ఇటీవలి అల్లరులలో భివాండిలో 200 మంది, జలగాంలో 80 మంది, మహాడ్‌లో 9 మంది గాయపడినట్లు మహారాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల వలన తెలుస్తున్నది.

అల్లరుల సందర్భంగా భివాండిలో 700 మంది, జలగాంలో 69 మంది, మహాడ్‌లో 57 మంది అరెస్ట్ అయినట్లుకూడా తెలుస్తున్నది.

ప్రశాంత పరిస్థితి

ఇటీవల అల్లర్లు లూటీలు గృహదహనాలకు గురి అయిన భివాండి, మహాడ్, జలగాం పట్టణాలు నిన్న ప్రశాంతంగా ఉన్నట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలవలన తెలుస్తున్నది.

భివాండిలో ఒకచోట గృహదహనం సంఘటన, చుట్టుపక్కల గ్రామాలలో చిన్న చిన్న సంఘటనలు తప్ప చెప్పుకోదగిన పెద్ద సంఘటనలు జరుగలేదు.

బెంగాల్ హోంశాఖ కార్యదర్శి బదిలీ

మరికొన్ని పదవులలో కూడా మార్పులు

కలకత్తా, మే 11: వచ్చే వారాంతంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాధికారులలో తీవ్రమైన మార్పులు జరగవచ్చునని అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

గవర్నర్ సలహాదారు శ్రీ ఎం. ఎం. బాసు కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్‌తో సమావేశానంతరం నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రాష్ట్ర రెండు, మూడు రోజులలో ప్రభుత్వంలో కొన్ని మార్పులు జరగవచ్చునని కొందరు ఐ. ఎ. ఎస్., ఐ. పి. ఎస్. అధికార్లు బదిలీ జరగవచ్చునని చెప్పారు.

రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. బి. రాయ్, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. ముర్షీద్ ప్రభృతులు బదిలీ కావచ్చునని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్ కూడా నిన్న శ్రీ ఎల్. పి. సింగ్‌తో చర్చలు జరిపారు.

శ్రీ సింగ్ గవర్నర్‌కు ఇతర సలహాదార్లు అయిన బి. బి. ఘోష్, కె. సేన్, ఎ. ఎల్. కిద్వాయ్‌ని, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. మల్లిక్‌ను కూడా కలుసుకున్నారు.

ముఖ్యంగా నక్సలైట్ల కార్యకలాపాల దృష్ట్యా పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి గురించి చర్చించినట్లు శ్రీ బాసు చెప్పారు.

వేర నిరోధక చట్టాన్ని ప్రవేశపెట్టే విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ వెంటనే దానిని వర్తింప చేయడం జరగదని పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం దీనిని పరిశీలించి ఆమోదించవలసి వున్నదని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్లో ఉన్నతాధికారుల బదిలీలు

కలకత్తా, మే 11: పశ్చిమబెంగాలులోని కొంతమంది ముఖ్యమైన ఉన్నతాధికారులను వచ్చేవారం వారి స్థానాలనుండి బదిలీ చేయనున్నట్లు అధికారయుతంగా తెలిసింది.

ఢిల్లీనుండి వచ్చిన దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.పి. సింగ్‌తో పశ్చిమబెంగాల్ గవర్నరుకు హోంశాఖ సలహాదారు అయిన శ్రీ ఎం. ఎం. బసు సుదీర్ఘ సంభాషణలు జరిపిన అనంతరం విలేఖరులతో ప్రసంగిస్తూ ఈ విషయం తెలియజేశారు.

పశ్చిమబెంగాల్ హోంశాఖ కార్యదర్శి ఎస్.బి. దేవ్, సహాయ కార్యదర్శి మురీద్ ఎస్ వారి వారి స్థానాలనుండి బదిలీ చేయబోతున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. వీరితోపాటు మరికొందరు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులనుకూడా బదిలీ చేస్తున్నారు.

శ్రీ సింగ్‌తో రాష్ట్ర గవర్నరు విడిగా చర్చలు జరిపారు.

చవాన్ గదిలో జర్నలిస్టుల "నిర్బంధం"

బొంబాయి, మే 11: బొంబాయి మెరైన్ డ్రైవ్‌లో ఉన్న దేశీయాంగమంత్రి నివాస గృహంలోని ఒక గదిలో నేడు డజను మంది జర్నలిస్టులు, శ్రీ చవాన్, మహారాష్ట్ర ఐ.జి. శ్రీ రాజాధ్యక్ష కొద్దిసేపు చిక్కుకుని పోయారు.

అల్లర్ల

పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గుదల

జూన్ 1 నుంచి అమలు : రాజ్యసభలో కేంద్రమంత్రి త్రిగుణసేన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 11 : గౌహతి, బరౌని, కోయాలి ప్రాంతాలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గించబడినవి తగ్గించిన ధరలు వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తాయి.

చమురు ధరల పరిశీలనకుగాను ప్రభుత్వం నియమించిన శాంతిలాల్ షా కమిటీ కొన్ని సిఫారసులు చేసింది. ఈ సిఫారసులను పురస్కరించుకుని ప్రభుత్వం పై నిర్ణయానికి వచ్చింది.

కొత్త ఏర్పాట్ల ప్రకారం దాదాపు అన్ని పెట్రోలియం ఉత్పత్తుల (వినియోగదారుల) ధరలు పైన తెలిసిన చమురు శుద్ధికర్మాగారాలున్న ప్రాంతాలు గాక దేశంలోని అన్ని ఇతర ప్రాంతాలలోను దాదాపు ఇప్పటి ధరలే ఇక ముందు కూడా కొనసాగుతాయి.

కాని, మోటారు స్పిరిట్ (హ్యాన్డ్ కార్లకు ఉపయోగించేది) నఫ్తా, ఫర్నేస్ నూనె, మరి కొన్ని రకాల నూనెల ధరలు స్వల్పంగా పెరుగుతాయి.

ఎన్నో నెలలకటువ తేదీనుంచి అమలులోకివచ్చే ఈ కొత్త ధరల పథకం మూడేళ్ళ పాటు అమలులో వుంటుంది.

దేశంలో ఇప్పుడు సుమారు 2 లక్షల మంది వంటకుగాను పెట్రోలియం వాయువు వాడుతున్నారు. కొత్త ధరల ఫలితంగా ఈ వాయువు ఇప్పటికంటే తక్కువ ధరకు లభ్యమవుతుంది.

ప్రైవేట్ కంపెనీలు సరఫరా చేసే 14.5 కిలోగ్రాములు పెట్రోలియం వాయువు గల సిలిండర్ వెలలో మూడు రూపాయలు తగ్గించాలని శాంతిలాల్ షా కమిటీ సిఫారసు చేసింది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సరఫరా చేసే పెట్రోలియం వాయువు ధరలు కూడా తగ్గుతవి.

ఈ పెట్రోలియం ఉత్పత్తుల తగ్గింపు ధరలు బొంబాయి, కాండ్ల, ఓఖా, పారాదీప్, గోవా, 'కొచ్చిన్, మద్రాసు, విశాఖపట్నం, కలకత్తా, డిగ్బాయ్ (అస్సాం) రేవులున్న ప్రాంతాలకు కూడా వర్తిస్తుంది.

విదేశీ నూనె సంస్థలతో సంప్రతించి కొత్త ఒప్పందాలు కుదుర్చుకోవడానికి, విదేశ నిర్ణయ సంస్థగా పని చేయడానికి వీలుగా జాతీయ పెట్రోలియం ఉత్పత్తుల పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఈ సంఘం చేసిన సిఫారసును ప్రభుత్వం నిరాకరించింది. ఈ విధులు నిర్వహించే బాధ్యత కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి దేవసేన్ ప్రభుత్వం అభిప్రాయపడింది.

వినూత్న ఇంధనం విక్రయ ధరలను పెంచాలని ఈ కమిటీ సిఫారసు చేసినప్పటికీ ప్రభుత్వం వీటిని పెంచరాదని నిర్ణయించింది.

మోటారు స్పిరిట్, హైస్పీడ్ డీజిల్ ఆయిల్, కిరోసిన్‌లపై డీలర్ల కమిషన్ ఇప్పటి మాదిరిగానే వుంటుంది.

దేశంలో ముడి నూనె ఉత్పత్తికి అయ్యే ఖర్చును బట్టితంగా అంచనా వేయడానికి నిపుణుల సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రస్తుత ధరలకు, కొత్త ధరలకు మధ్య గల తేడాను అదనపు సుంకాల ద్వారా పర్యవేక్షణ చేయడం వల్ల ప్రభుత్వానికి సాలీనా అయిదు కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం వస్తుంది.

శాంతిలాల్ షా కమిటీ సిఫారసులపై ప్రభుత్వంతీసుకున్న నిర్ణయాలను కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలో ప్రకటించారు. లోక్‌సభలో ఈ శాఖ సహాయ మంత్రి డి. ఆర్. కవాన్ ప్రకటించారు.

బస్సు ప్రమాదంలో ఇద్దరి మృతి

23 మందికి గాయాలు : బందరు దగ్గర దుర్ఘటన

(స్వకీయ విలేకరి)

బందరు, మే 11 : ఇక్కడి పంపుల చెరువు సమీపంలో విద్యుత్ స్తంభాన్ని గత రాత్రి కోనూరు-డోకిపర్రు బస్సు ఢీకొన్న ప్రమాదంలో యిద్దరు మరణించారు. 23 మంది గాయపడినారు.

రాత్రి 9 గంటలకు విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బస్సు బోల్తా పడింది. బందరు వైపుకు బస్సు వస్తున్నట్లు చెప్పబడుతున్నది.

గొరిపర్తి బుచ్చి వెంకటేశ్వర్లు (35—గూడూరు) అక్కడికక్కడే మరణించారు. కొటారి రామిళ్ళు (50—బందరు) ఆసుపత్రిలో మరణించారు. గోళ్ల శేషగిరిరావు (బస్సు కండక్టరు) కంచెర్ల నేతాజి, (మునిటరీ సిపాయి) లకు తీవ్రమైన గాయాలయినాయి. వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు నేతాజీ పరిస్థితి గడ్డుగా ఉందని తెలుస్తున్నది.

బందరు హోంగార్డుల కంపెనీ కమాండరు శ్రీ బి. దేవరాజ హుటాహుటిని ప్రమాద స్థలికి వెళ్లి గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకు వెళ్లారు.

ఇసుకదురుపేట పోలీసు స్టేషను సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వి. రమణారావు దర్యాప్తు చేస్తున్నారు. బస్సు డ్రయివరు తోగిన కృష్ణను పోలీసు నిర్బంధంలో ఉంచారు.

మద్రాసు నుంచి అదనపు బోగీలు

దక్షిణ రైల్వే అధికారి ప్రకటన

మద్రాసు, మే 11 : సెంట్రల్ స్టేషన్‌లోకి ఇండ్రడ్ పర్యటనల్ పండుగ సందర్భంగా నిన్న ఇక్కడ నుంచి బయల్దేరవలసిన పెక్కు రైళ్లు ఆగిపోయాయి.

ఈ కారణంగా నిన్న తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం సోమవారం నాడు మద్రాస్ సెంట్రల్ నుంచి ముఖ్యమైన రైళ్లకు అదనపు బోగీలను తగిలించడం జరుగుతుందని దక్షిణ రైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ జి. ఎస్. పాల్దానా ప్రకటించారు.

ఇదిలా ఉండగా ఎగ్మూర్ స్టేషన్ నుంచి ఒక్క పురుషై స్టేషన్ నుంచే సోమవారం మీనిలి రైళ్లన్నీ బయల్దేరి వెళ్లినట్లు గురువారాత్రి ప్రోద్ఘటించిన తర్వాత వార్త అందింది.

మంత్రి శ్రీమతి రోడామిస్త్రి

హైదరాబాద్, మే 11 : మహిళా సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి రోడామిస్త్రి ఈ నెల 17న ఢిల్లీ వెడతారు. 24వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

వృత్తి ప్రధానంగా పాలిటెక్నిక్ కోర్సులు

కేంద్ర సాంకేతికవిద్యా సహాదారు ఉద్బోధ : పాలిటెక్నిక్ సిల్వర్ జుబిలీ సభ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 11 : పాలిటెక్నిక్ సంస్థల్లోని డిప్లొమా కోర్సులను వృత్తి ప్రాధాన్యం గలవిగా రూపొందించడం అత్యవసరమని, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ (సాంకేతిక) విద్యాసహాయక సంయుక్త సలహాదారు శ్రీ ఎల్. ఎన్. చంద్రకాంత్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పాలిటెక్నిక్‌ల సిల్వర్ జుబిలీ రెండు రోజుల మహాసభ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ, పారిశ్రామిక కృత్తి పై విద్యీకరణ అవసరం దీర్ఘదృష్టితో పాలిటెక్నిక్ విద్యను కనీసం కొన్ని పాలిటెక్నిక్ సంస్థలలోనైనా పునర్వ్యవస్థీకరించి, ప్రత్యేకమైన కోర్సులు ప్రవేశపెట్టవలసిన దశకు దేశం చేరుకున్నదని, శ్రీ చంద్రకాంత్ తెలిపారు.

దేశంలో పాలిటెక్నిక్ విద్య విఫలమైనదనుకోవడం తప్పని ఆయన అన్నారు. ఈ విద్య విఫలమైనదని భావించేవారు, దానిలో ఆచరణాత్మకమైన విషయం లోపించిందని, నిపుణులను ఈ విద్య తయారు చేయదని, పాలిటెక్నిక్‌లలోని కోర్సులు ఇంజనీరింగ్ కళాశాలల్లోని డిగ్రీ కోర్సులను తక్కువ రకం అనుకరణలు మాత్రమేనని వాదిస్తారనియన చెప్పారు.

ఈ విమర్శకుల వాదాలను ఖండిస్తూ పాలిటెక్నిక్ కోర్సులలో 66 శాతం ప్రాక్టికల్స్ ఉంటాయని, సైద్ధాంతిక బోధన 34 శాతం మాత్రమే ఉంటుందని, శ్రీ చంద్రకాంత్ తెలిపారు. దీని తర్వాతకూడా డిప్లొమాలు కలవారు ఆచరణలో అంతగా ఉపయోగపడకపోతే, నిందించవలసింది పారిశ్రామికులనేనని ఆయన అన్నారు.

పారిశ్రామికులు ఇటీవలి కాలంవరకు పాలిటెక్నిక్ విద్యలో ఏమాత్రం ఆసక్తి చూపలేదని, శ్రీ చంద్రకాంత్ పేర్కొన్నారు. సాంకేతికజ్ఞులవరూ సిద్ధాన్తవేత్తలే లభ్యం కారని ఆయన అన్నారు. కనుక భవిష్యత్తులో పాలిటెక్నిక్ విద్య పట్ల ఇతోధిక ఆసక్తి చూపవలసింది పారిశ్రామికులేనని ఆయన చెప్పారు.

దేశంలో పాలిటెక్నిక్‌లో ఒక నిర్దిష్ట పథకం లేకుండా ప్రారంభించబడినవని శ్రీ చంద్రకాంత్ పేర్కొన్నారు. వాటిల్లో పెక్కు సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ఇవి పారిశ్రామిక వాతావరణానికి దూరంగా లేనందున వాటిల్లో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టడం సాధ్యంకాదు.

ఏ విద్యా వ్యవస్థలోనైనా, బోధన ప్రణాళిక, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగాని శ్రీ చంద్రకాంత్ అన్నారు. ఈ మూడింటిని సక్రమంగావరిష్కరిస్తే, ఈనాడు విద్యా వ్యవస్థలో ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలకు సమాధానాలు కనుగొనవచ్చు. పాలిటెక్నిక్‌లలో ఉపాధ్యాయుల మెరుగుదల నిరంతరాయంగా కొనసాగడం లక్ష్యంగా గల ఏ పథకానికైనా కేంద్రప్రభుత్వం

(మిగిలా 1వ కాలంలో)

సి.బి.ఐ. ద్వారా పరిశ్రమలశాఖ అధికార్లపై దర్యాప్తు

న్యూఢిల్లీ, మే 11 : ఉత్తరప్రదేశ్‌లో ఒక ప్రయివేటు వ్యక్తికి స్కూటర్ల ఉత్పత్తికి లైసెన్సు మంజూరు సందర్భంలో కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన కొందరు అధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కేంద్ర నేర పరిశోధక శాఖ ద్వారా దర్యాప్తు జరిపిస్తున్నట్లు పారిశ్రామిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్యసభలో ప్రకటించారు

ఎన్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాజనారాయణ పరిశ్రమలమంత్రిత్వ శాఖ అధికారి పై మళ్ళీ సభలో ఆరోపణ చేశారు. తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో స్కూటర్ల కర్మాగారం స్థాపనకు పారిశ్రామిక లైసెన్సుకోసం దరఖాస్తు చేసిన శ్రీ పి. ఎస్. సింగ్ అనే వ్యక్తి నుంచి మూడు లక్షల రూపాయల మొత్తాన్ని ఆ అధికారి కోరారని శ్రీ రాజనారాయణ అన్నారు. ఆ అధికారి శ్రీ సింగ్ వద్దకు వెళ్లారని, వారి మధ్య జరిగిన సంభాషణ టేప్ రికార్డు చేయబడి తనవద్ద వున్నదని కూడా శ్రీ రాజనారాయణ్ అన్నారు.

మంత్రి ఫఖ్రుద్దీన్ ఆలీఅహ్మద్ మాట్లాడుతూ కొందరు అధికారుల పై ఖరీదైన అవినీతి ఆరోపణను శ్రీ రాజనారాయణ ఇది వరకు కూడా సభలో ప్రస్తావించారని అన్నారు. శ్రీ రాజనారాయణ ఆరోపించినట్లు మంత్రిత్వ శాఖలోని తన కార్యదర్శి లైసెన్సు కోసం దరఖాస్తు చేసిన వ్యక్తిని కలుసుకోవడానికి వెళ్లారన్న విషయాన్ని మంత్రి ఖండించారు. కార్యదర్శికి సంబంధించిన పర్సనల్ అసిస్టెంట్ మాత్రం వెళ్లాడని, ఆ పి. ఎ. పై చర్య తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

శ్రీ మహావీర్ త్యాగి అనుబంధ ప్రశ్నలకు సంబంధించి మాట్లాడుతూ, ఈ విషయాన్ని కేంద్ర నేరపరిశోధకసంస్థ దర్యాప్తుకు తాము అప్పగించినట్లు తెలియజేశారు.

ఎగుమతులపై సర్-చార్జి

పది రూపాయలే

నెల్లూరు, మే 11 : రాష్ట్రంనుంచి బియ్యం ఎగుమతులపై సర్చార్జి క్వింటాల్ ఒకటికి పది రూపాయలుగానే ఉంటుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి నేడు స్పష్టం చేశారు.

ఆయన ఇలా అన్నారు : "మే 10 తేదీ ఆంధ్రపత్రికలో వాలుగల పేజీలో ఎగుమతులపై సర్చార్జి రు. 5 లకు తగ్గింపు అన్న శీర్షిక కింద బియ్యం ఎగుమతులపై సర్చార్జిని రు. 10 నుంచి 5 లకు తగ్గించుటకు ప్రభుత్వం అంగీకరించి ఉత్తర్వులు జారీచేయగా ఇటీవలే నేను వెల్లడించినట్లు ప్రచురించారు. అది సరికాదు. సర్చార్జి క్వింటాల్‌కు రు. 10 లు గానే ఉంటుంది.

(4వ కాలం తరువాయి)

ఉపాధ్యాయులు తోడ్పడుతుందని ఆయన తెప్పారు.

పారిశ్రామికవేత్త శ్రీ భాను ప్రసాద్ ప్రసంగిస్తూ పారిశ్రామిక పరిజ్ఞానం, పారిశ్రామిక ఉత్పత్తి పై విస్తీర్ణకరణలకు తగినట్లుగా పాలిటెక్నిక్‌లు తమ విద్యా పద్ధతిని రూపొందించుకోవాలని కోరారు.

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం.వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ, ఒక విద్యార్థిని పాలిటెక్నిక్‌లో చేర్చుకోక ముందు అతడు కనీసం 12 సంవత్సరాలతోటయినా సాధారణ విద్యాభ్యాసం చేసి ఉండాలని అన్నారు. ప్రాథమిక దశనుండి స్కూళ్లలో విద్యార్థులకు గురువో అనుభవం నమకూర్చాలని అయన చెప్పారు.

పాలిటెక్నిక్ కోర్సుల పునర్వ్యవస్థీకరణ, కోర్సుల వైవిధ్యీకరణ, వృత్తి విద్యాసంస్థల్లో చేరడానికి కనీసపు విద్యార్హతల నిర్ణయం గురించి సమావేశ చర్చలు జరిగాయి.

పాలిటెక్నిక్ విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ టి.కె. దాస్ సదస్యులకు స్వాగతం చెప్పారు.

ఎం. కె. తో సంబంధాల పెంపుదల

అకాలీదళ్ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 11: పంజాబ్‌ను పంజాబులో చేరుస్తూ ప్రధాని తీర్పునివ్వడానికి తోడ్పడిన ప్రతిపక్షాలతో ముఖ్యంగా డి. ఎం.కె. తో, సంబంధాలను మరింత మెరుగు పరచుకోవాలని శిరోమణి అకాలీదళ్ (సంత్ వర్గం) అధిష్ఠానవర్గం నేడు నిశ్చయించింది.

అధిష్ఠానవర్గం సమావేశం అనంతరం దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేందర్‌సింగ్ పత్రికావారితో మాట్లాడుతూ, చండీగఢ్‌ను పంజాబులో చేర్చడాన్ని ఖరారు చేసుకోవడానికి ప్రతిపక్షాల తోడ్పాటు అవసరమైందన్నారు.

ప్రాంతీయం వారీ ప్రమోషన్లు

పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, మే 11 : ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు సర్వీసులను వేరుగా ఉంచాలని, ప్రమోషన్లను ప్రాంతీయంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి. ఇంజనీర్ల సంఘం సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ఆ పద్ధతి అనుసరించడం ద్వారా ఎవరికీ అన్యాయం జరుగకుండా ఉండవలసిన అవసరం లేదన్నారు. ఒక ప్రాంతంవారి ప్రమోషన్లవల్ల మరొక ప్రాంతంవారికి ఇబ్బంది కలగజన్నారు.

ఇంజనీర్లు సంప్రదింపుల సంబంధమైన ప్రయోజనాలు ప్రాప్తించుటకు ప్రభుత్వం అనుసరించవలసిన పద్ధతి అనేకసార్లు తీర్మానించారు.

సర్వీసుల విభజనకు సంబంధించిన వ్యవహారంలో ఆంధ్ర ప్రాంతంవారికి జరిగిన అన్యాయంపట్ల సభ్యులు ఆందోళనను వెలిబుచ్చారు. సర్వీసుల విభజన వల్ల ఎక్కువ ఇబ్బందులకు గురయినది. ఆంధ్ర ప్రాంతంవారేనని ఇక్కడ జరిగిన అధ్యయన సమావేశంలో పేర్కొన్నారు. తమకు తమ పదోన్నతి బాధకాలను ప్రభుత్వానికి దాఖలాగా పంపడమైనదని ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. వి. సుబ్బారావు తెలిపారు.

'నేను పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయలేదు'

రాజ్యసభ ఎన్నికలపై కొత్త కాంగ్రెసు కార్యదర్శికి శ్రీ బిజూ పట్నాయక్ జవాబు

న్యూఢిల్లీ, మే 11 : రాజ్యసభకు యిటీవల ఒరిస్సాలో జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నారాయణ పాత్రాకు తాము బహిరంగంగా వ్యతిరేకంగా పని చేయలేదని, ఒరిసా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయకు ఒక లేఖ ద్వారా కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎస్. బహుగుణాకు తెలియ చేశారు.

అయితే తాము యీ ఎన్నికలో ప్రయోజనకరమైన త్రర్జ వహించని మాట మాత్రం వాస్తవమేనని, అందుకు కారణం శ్రీ పాత్రాపై ఒరిసా కాంగ్రెసు శాసన సభా పక్షంలో అధికారకే వ్యతిరేక అభిప్రాయం ఏర్పడి ఉండటమేనని, కూడా ఆయనలేఖలో పేర్కొన్నారు.

శ్రీ బహుగుణా బిజూపట్నాయక్‌కు ఒకలేఖ వ్రాస్తూ కొత్త కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసినందుకు మీపై క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోవలదు ? అని సంజాయిషీ కోరారు.

మొన్నటి శ్రీ పట్నాయక్ జర్మనీ నుంచి తిరిగి వచ్చారు. శ్రీ బిజూ పట్నాయక్ నిన్నరాత్రి కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్ రాంమకలుసుకుని ఆయనకు తమ సమాధానం వకలును అందజేశారు.

ఆ లేఖలో ఆయన తాము యిదివరకే ఒరిస్సా కాంగ్రెసు శాసన సభా పార్టీ అభిప్రాయాలను తెలిపి వున్నామని పేర్కొన్నారు.

కొత్త కాంగ్రెసు కార్యవర్గం లోగడ సమావేశమైనప్పుడు పలువురు సభ్యులు యిటీవల ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసిన వారిపై క్రమశిక్షణా చర్యను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అట్టి చర్యకు అర్హులైన వారిలో బిజూ పట్నాయకు, శ్రీమతి జహానారా జైపాల్‌సింగ్ (కేంద్ర ఉపమంత్రి)ల పేర్లు ఉన్నాయి.

బీహార్ నుంచి రాజ్యసభ స్థానాలలో ఒక దానికి శ్రీమతి జహానారా జైపాల్ సింగ్ యిండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు అయితే యీ వారం ప్రారంభంలోనే, కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమె యిచ్చిన సంజాయిషీని పరిశీలించి ఆమె చర్యను క్షమించటం జరిగింది. అయితే మున్ముందు ఇట్టివి జరగరాదన్న హెచ్చరికకూడా చేయటంజరిగింది.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యవర్గం

19న అయిపతిలో సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 : ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం ఈ నెల 19వ తేదీనాడు అయిపతిలో సమావేశమై పంచాయతీ సంస్థల ఎన్నికలు, శాసన మండలి ఎన్నికలలో పార్టీ విధానాలను గురించి చర్చిస్తుంది.

ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య నేడొక పత్రికా ప్రకటనచేస్తూ జిల్లా రాజకీయ సభలు, కేంద్ర నాయకుల పర్యటనకు ఏర్పాటు వగైరాలను గురించి కూడా కార్యవర్గం చర్చించ గలదన్నారు.

నిధి సేకరణ కూపనుల అమ్మకానికి జిల్లాల వారీగా కోటాలు నిర్ణయించడం కూడా పరిశీలనకు రాగలదన్నారు.

అఖిల భారత కాంగ్రెసు నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఆదేగాక మే 19 శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవం. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ సంజీవరెడ్డి తన జన్మదినం నాడు తిరుపతిలో ఉండడం ఆచారంగా వస్తున్నది

జంట నగరాలలో టెలిఫోను రేట్లు

హైదరాబాద్, మే 11 : మూడు నెలలో మొదటి 150 లోకల్ కాల్స్‌కు చార్జీ ఉండదని హైదరాబాద్ టెలిఫోన్స్ జిల్లా మేనేజరు విడుదల చేసిన పత్రికా ప్రకటనను అనుసరించి తెలుస్తున్నది. తరువాత 600 కాల్స్‌కు ఒక్కొక్క దానికి 15 పైసలు వసూలు చేస్తారు. 750 దాటిన తర్వాత కాల్‌కు ఆ మూడు నెలలో 20 పైసల చొప్పున వసూలు చేస్తారు.

ఇది హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలలోని చందాదారులకు వర్తిస్తుంది. మే 15 నుంచి ఈ రేట్లు అమలులోకి

ఆకాశవాణి

బుధవారం, మే 13

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ - 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 శుభోదయం 7.45 సంకీర్తనం 8.30 ఎస్. ఎస్. బాబు-పయోలిన్ మ - 12.20 సిందీపాఠం 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ.

సా - 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామసీమలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 వాసుకురిసినరాత్రి - నాటిక 8.15 ఎస్. ఎస్. బాబు-పయోలిన్ 9.45 లలితసంగీతం 10.00 విజయవాడ వార్తలు 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా 5.55 నుండి రా 10.35 వరకు

(217.4 మీటర్లు)

ఉ - 6.30 వందేమాతరం 6.45 సుగంధగీత్.

మ. - 2.00 చిత్రపటాలు 2.20 నిలయ విద్వాంసులు 2.30 శాస్త్రీయ సంగీత్.

రా - 8.00 కన్నడకార్యక్రమము 9.00 చిత్రపటాలు 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ - 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్‌వెళ్ళు.

మ - 11.45 చిత్రతరంగిణి 12.00 వేలలితారావు— వీణ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 పిడి పంటలు 2.01 మాదాకొండ కవులతోటి

సా.—5.30 వేలలితారావు— వీణ 5.55 స్థానిక ప్రసారములు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 వాద్యబృందం 4.05 వెలుగుబాట 7.15 పంట సీమలు 7.40 వాసుకురిసినరాత్రి 8.15 చిత్రతరంగిణి 9.45 లలితసంగీతం 10.00 మాదాకొండ కవులతోటి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీటర్లు)

ఉ - 6.00 వందేమాతరం 6.30 సేవా కార్యక్రమం 6.45 సంగీతవిద్యార్థుల 7.30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8.45 శాస్త్రీయసంగీతం 9.15 తిరుచ్చిలోకనాథన్ 9.30 కర్నాటకసంగీతం 10.30 మహిళా సం.

మ - 11.55 మానిల నెయ్యమిగల్ 12.30 ఎస్. కల్యాణ-పయోలిన్ 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.45 వాద్య సంగీత్.

సా.—5.30 కార్మికుల కార్యక్రమము 6.30 కార్యక్రమ వివరణ 8.00 వాసుకు 9.15 ఎస్. కల్యాణ-పయోలిన్ 10.00 చిత్రగానం 10.30 ఎస్. కృష్ణన్ 11.00 జనగణమన.

లాటరీ టిక్కెట్లు

తమిళనాడు 5 సీరియల్‌కు, రూ. 6-50 మైసూరు 10 సీరియల్‌కు, రు. 11-50. పై రెండు రాష్ట్రముల 15 టిక్కెట్లకు, రు. 16-50. టిక్కెట్లన్నియు రిజిష్టరు ద్వారా పంపబడును. 1 టిక్కెట్టు రు 1.30.

తమిళనాడు మరియు మైసూరు సిండికేట్‌లో చేరగోరువారు, ఒక్కొక్కటికి. 1000 టిక్కెట్లు కొన్నవి 50 షేరు. షేరు ఒకటికి రు 25, ½ షేరు రు. 13. 20—5—70 తేదీలోపల టిక్కెట్ల నెంబర్లు వారివారికి తెలుపబడును. K. లక్ష్మి, 19/161, ఎస్. ఎస్. సాహెబ్ వీధి కడప

కనబడుటలేదు

పేరు: పానుమంతయ్య-వయస్సు 15 సంవత్సరాలు 4½ అడుగు. యెరుపు రంగు. 6.8.1968 తేది నుండి (రెండు నెలలు) కనుబడుటలేదు. పిల్లవాడు వుండుచోట యీ క్రింది అడ్రసుకు తెలియజేసినవారికి తగిన బహుమతి యివ్వగలము. నీ తల్లి చాలా దిగులుతో మిక్కిలి విచారిస్తున్నది. నీవు యెక్కడ వున్నదీ తెలియక మేమంతా చాలా బాధ పడుచున్నాము. ఎక్కడవున్నావనే వెంటనేరావలెను. లేదా పుత్తరం వ్రాస్తే నీఖర్చులకు డబ్బు పంపగలం"పి. సుందరరామయ్య రెడ్డి, 3/18, అవారమ్ వీధి, మద్రాసు 1. (పి5:23826)

ప్రజాదరణ పొందిన తెలుగు సినిమా పాటలు

రికార్డు నెం.	పాట	సినిమా
GE 43108	— పరమేశ్వరి	— ధర్మదాత
N 70078	— ఓ నాన్నా ?	—
GE 43109	— అందాల పసిపాప	— చిట్టి చెల్లెలు
N 70085	— హిమాలయంలో	— జై జవాన్
	పాలబుగ్గల	— "
GE 43101	— మనిషిని బహ్మయ్య	— కథానాయిక మొల్ల
GE 43082	— నీలో నేనై	— ఆలీబాబా 40 దొంగలు
N 70066	— అల్లాయా అల్లా	— "
GE 43085	— పొందవులు తుమ్మెద	— అక్కా చెల్లెలు
GE 43073	— పాపాయి నవ్వాల	— మనుషులు మారాలి
	దూరపు సింధూరపు	— "
GE 43060	— విన్నారా విన్నారా!	— సంబరాల రాంబాబు
GE 43055	— మనసే కోవెలగ	— మాతృదేవత
	మానవ జాతి	— "
N 70056	— టూ! టూ! వీడుకోలు	— బుద్ధిమంతుడు

Columbia Saraswathi Stores, MADRAS—2. HIS MASTER'S VOICE

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు దిగువ సంతకపుదారునిచే సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి:

వరుస నెం.	పని పేరు	పని సుమారు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు
1.	రేణిగుంట యందలి 132 K. V. సబ్ స్టేషన్ యార్డులో కేబుల్ కందకాలు త్రవ్వుట.	రు. 89,000	రు. 2,225

పూర్తి వివరములు గల స్పెసిఫికేషనులు కావలసినవారు టెండరు డాక్యుమెంటు పెట్టు 1కి రు. 8-24 (రూపాయలు ఎనిమిది మరియు ఇరవై నాలుగు పైసలు మాత్రమే) వంతున మనియార్డరు ద్వారా లేక నగదుగా (తిరుగు జమ రాదు) వెల్లించి చీఫ్ అకౌంటెంట్ / ఆఫీస్ ఆఫ్ ది మేనేజింగ్ ఇంజనీర్ / టి. ఎల్. సి. సర్కిల్ / కడప వారినుండి పొందవచ్చును.

టెండరు అమ్మబడు ఆఖరు తేది : 20—5—1970.

టెండరు అందుకొనుటకు ఆఖరు తేది : 22—5—1970 సా॥ 3 గంటలకు.

టెండర్లు తెరువబడు ఆఖరు తేది : 22—5—1970 సా॥ 4 గంటలకు.

ఫోన్ : 221
తంతి : TRALICON

మేనేజింగ్ ఇంజనీరు.
టి ఎల్ సి సర్కిల్ : కడప.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ మరియు రహదార్లు భవనముల శాఖ

టిల్ టెండరు నోటీసు నెం. 1/70-71

1. సీలువేసిన లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిన ఈ క్రింద కనుబరచిన పనులకు గాను, టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు, భవనములశాఖ) చిత్తూరు వారిచే కొత్త నిబంధనల ప్రకారము నమోదుకాబడిన, 3వ తరగతికి చెందిన కంట్రాక్టర్లనుండి (III class Registered contractors) 21—5—70 తేదీ సాయంకాలము 4—00 (I. S. T.) గంటల వరకు తీసికొనబడును. అదే రోజున, సాయంత్రము 4 గంటల 5 నిముషములకు టెండర్లు తెరువబడును.

2. టెండరు ఫారములు వగైరా ఆఫీసు పనివేళలు కాలములో 15—5—70 మొదలు 21—5—70 వరకు అమ్మకపు పన్నులోనూ టెండరు ఫారము ఖరీదు, చిత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పద్దునకు III Other Remittances క్రింద చలానాను కట్టి టెండరు ఫారములు ఆఫీసునుండి పొందవచ్చును. ఈ కట్టినసొమ్ము ఏ పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు.

3

పంచాంగం

శ్రీ సాధారణనామ సం. వైశాఖ శు. సప్తమి
1970 సం మే 12 మంగళవారం
మం. సప్తమి: రా 2.39, పుష్యమి: ప 3.17, వర్జ్యం: లేదు.
1970 సం. మే 13 బుధవారం
బుధ. అష్టమి: రా 5.12, ఆశ్రేష: సా. 6.22, వర్జ్యం: ఉ 5.44 మొదలు 7.32 వరకు.

ఆంధ్రపత్రిక
ఒరులేయవి యొనరించిన నరవర యప్రియమును తన మనంబునకగు దా నొరులకు నవి సేయ కునికి
పరధనమును పరదార ధర్మపథముల కొల్లన్
(మహాభారతము)
శ్రీ సాధారణనామ సం. వైశాఖ శు. సప్తమి మంగళవారం

విశాఖపట్టణం రేవు అభివృద్ధి

—:o:—

విశాఖపట్టణం రేవును త్వరితగతిని ఇప్పటికన్నా ఎక్కువగా అభివృద్ధి పరచవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని జాతీయ ఆర్థిక పరిశోధనా మండలి వారు కూడా ఆ రేవు పట్టణాన్ని గురించి జరిపిన తమ సర్వేలో విశదం చేశారు 1978-79 నాటికి ఈ రేవు నుంచి ఎగుమతులుగాని, దిగుమతులుగాని మొత్తం 140 లక్షల టన్నులు పెరగవచ్చునని, కాబట్టి అందుకు తగిన విధంగా ఆ రేవును అభివృద్ధి పరచవలసి ఉంటుందని ఆ పరిశోధనా మండలి వారు భావిస్తున్నారు

విశాఖపట్టణం రేవు నుంచి ముఖ్యంగా ఇనుప ఖనిజం ఎగుమతి అవుతూఉంది ఈ ఇనుప ఖనిజం ఎగుమతి రోను రోను పెరుగుతున్నది ఇటీవల జపాన్ మరి సంస్థలతో ఇనుప ఖనిజం సరఫరాకు సంబంధించి వారు కున్న ఒప్పందాలే ఇందుకు సాక్ష్యం ఇప్పుడు విశాఖపట్టణం చుట్టు ఎక్కిల అనేక రకాల పరిశ్రమలు తలఎత్తుతున్నాయి ఒక ఉక్కు కర్మాగారాన్ని కూడా ఆ ప్రాంతంలో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది ఈ అన్నింటినీ దృష్టిలో పెట్టుకు చూస్తే ఈ రేవులో గిడ్డీ రోను రోను ఇంకా అధికంకావుతుందన్నది నిర్వివాదమైన విషయం ఇలాంటి అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుంటే, ఈ రేవును అంత కాలం ఇప్పటికన్నా పెద్ద రేవుగా అభివృద్ధి పరచవలసిన అవసరం స్పష్టంగా కనిపిస్తున్నది.

పైగా విశాఖపట్టణం ఏక రాష్ట్రం రేవు పట్టణం కాదు ఈ రేవు ఒక్క ఆంధ్రప్రదేశ్ కే గాక ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ల వంటి రాష్ట్రాలకు కూడా వినియోగపడుతున్నది. ఒక్క ఇనుప ఖనిజమే గాక, ఇంకా అనేక రకాల సరుకులు విశాఖపట్టణం రేవునుంచి ఎగుమతి అవుతున్నాయి విశాఖపట్టణం "లోతునీటి రేవు" గనుక, ఆ రేవు చుట్టు ఎక్కిల ముందుముందు ఇంకా అధికంగా అతి ముఖ్యమైన పరిశ్రమలు తలఎత్తే వీలు పుష్కలంగా ఉంది కాబట్టి విశాఖపట్టణం రేవును అభివృద్ధి పరుస్తూ ఉన్న ఎంద ర్భంలో ఒకసారి, పది హేనుసంవత్సరాల దృష్టితోనే గాక, ఇంకా ఎక్కువ దూరదృష్టి వహించి ఇలా పనులు చేయవలసిన అవసరం ఉన్నట్లు గోచరిస్తుంది.

పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కొంత వెనుకబడి ఉన్నా, ముందు ముందు కూడా ఇట్లానే ఉంటుందని లేదు. వ్యవసాయానికి వ్యవసాయము పరిశ్రమలకు పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ ఉంటే, రాష్ట్రంలో విశాఖపట్టణం రేవునేగాక ఇంకా ఎక్కువ రేవులను ఇప్పటికన్నా ఎక్కువ అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకత ఉంది. రాష్ట్రం మీదుగా పోతున్న మూడు ప్రధాన రైలు మార్గాలను కలుపుతూ, కొత్త రైలు మార్గాలను వేసికల్పితే అప్పుడు రాష్ట్రంలో వ్యాపారాదిక పద్ధతిలో కొత్త అధ్యాయం ప్రారంభమై రాష్ట్రంలోని రేవులపై గిరాకీ విధిగా పెరుగుతుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో రేవుల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము కూడా ఇప్పటికన్నా ఎక్కువ అయిన ఆలోచనతో పథకాలను పన్నవలసిన అగత్యం కళ్ళ ముందు స్పష్టమై గోచరిస్తున్నది.

—:o:—

రాష్ట్రపతి ఎన్నిక సుప్రీంకోర్టు తీర్పు

(1 వ పేజీ తరువాయి)

మిమ్మల్ని నేను అభినందిస్తున్నానని అన్నారు. న్యాయ స్థానం వారు తీర్పులోని అన్ని స్థానాలు, ప్రేక్షకులు నిలబడే గది అంతా కూడా నిండిపోవడం జరిగింది. కొంత మంది బయట క్యూలో నిలబడ్డారు.

రాష్ట్రపతి ఎన్నిక దావా విచారణ జనవరి 12వ తేదీన ప్రారంభమై మే 8 వ తేదీన ముగిసింది. మొత్తం 50 పనిదినాలు ఈ దావా విచారణకు పట్టాయి. వీరుల తరపు సాక్షులు 55 మంది సహా మొత్తం 116 మంది సాక్షులను విచారించారు. వారి సాక్ష్యం 1500 పుటలు (సైక్లోస్టైల్ చేసినది) ఉన్నది. న్యాయ స్థానం వారు అంగీకరించిన రుజువులు 1700 పుటలు మేరకు వచ్చాయి.

సుప్రీం కోర్టు చరిత్రలో ఈ దావా పెక్కు ప్రధాన స్థానాలను సంపాదించింది. సాక్షుల వివరాలు సాక్ష్యాన్ని పరిశీలించడం, క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం, న్యాయ స్థానంలో విన్పించడం ఇదే మొదటిసారి.

అన్నింటికంటే గొప్ప విషయమేమిటంటే, రాజ్యాంగం రీత్యా సుప్రీం కోర్టు న్యాయమూర్తులను నియమించడానికి అధికారంగల రాష్ట్రపతిని న్యాయ స్థానంలో స్వయంగా విచారించడం.

రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ గిరికి ప్రధాన ప్రత్యర్థి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యక్తిగత పక్షపాతాలను దూషిస్తూ, కరపత్రాన్ని ప్రచురించి, పంచిపెట్టడంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె మంత్రివర్గ సహచరులు కొంత మంది సహా శ్రీ గిరి అనుయాయులు బాధ్యులా కాదా అన్నదే న్యాయస్థానం విచారణకు వచ్చిన ప్రధాన సమస్య. వాదులు పైకరపత్రం ప్రచురణ, పంపిణీని సాకుగా తీసుకొని శ్రీ గిరి పార్లమెంట్, శాసన సభల సభ్యులపై అసంగతమైన పలుకుబడిని వినియోగించడం జరిగిందని ఆరోపించారు.

నామినేషన్ పత్రాలలో ఒకదానిని తిరస్కరించడం చట్ట విరుద్ధమా కాదా అలా అయితే దానివల్ల శ్రీ గిరి ఎన్నిక చెల్లకుండా పోతుందా అన్న న్యాయశాస్త్ర సంబంధమైన సమస్య ఒకదానిపై న్యాయస్థానంలో వాదోపవాదాలు జరిగాయి.

ప్రధాన వాది అయిన శ్రీ అబ్దుల్ ఘనీ దార్ (63) హర్యానాకు చెందిన వాణిజ్యవేత్త. పంజాబ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ప్రతాప్ సింగ్ కైరాన్‌కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించి ఆయన యావజ్జాతి దృష్టిలో పడ్డారు. ఆయన ఇప్పుడు లోక్‌సభ సభ్యులు. ఇండిపెండెంట్‌గా ఎన్నికయ్యారు. సంస్థా కాంగ్రెస్‌తో కలిసి మెలిసి వ్యవహరిస్తున్నారు.

వాదులలో మరో ప్రముఖుడు శ్రీ ఎస్. శ్రీరామరెడ్డి. పైనూరు నుంచి రాజ్యసభకు ఎన్నికయిన సంస్థా కాంగ్రెస్ సభ్యుడు. పార్టీలో చీలిక రాక ముందు ఆయన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి ఒకప్పుడు కార్యదర్శిగా వ్యవహరించారు. వయస్సు 58 సంవత్సరాలు.

76 సంవత్సరాల వయస్సు గల రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి స్వాతంత్ర్యయోధునిగాను, కార్మిక నాయకునిగాను సుదీర్ఘమయిన చరిత్ర వున్నది.

జన్మతః ఆంధ్రుడయిన శ్రీ గిరి ఐర్లాండ్‌లో న్యాయశాస్త్రాన్ని అభ్యసించి భారతకు తిరిగి వచ్చి న్యాయవాద వృత్తితో ప్రమేయం కుండా స్వాతంత్ర్యోద్యమానికి రెండవ సరుసగా రవాణా కార్మికులను సమీకరించి దానికి నడుంకట్టారు. భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు ఆయన వ్యవస్థాపకులు. కేంద్రీయ శాసనసభలో కార్మిక వ్యవహారాల గురించి ప్రముఖంగా మాట్లాడింది ఆ రోజుల్లో ఆయన ఒక్కరే.

మద్రాసులో స్వాతంత్ర్యం రాక ముందు కాంగ్రెసు ప్రభుత్వాలలో ఆయన రెండుసార్లు వైస్రాయ్ కుమారమంగళం వాదించారు.

రాజకీయ వ్యాఖ్యానం

కంబోడియా: భారతదేశము

కంబోడియాలో ఏర్పడిన సంక్షోభం భారత విదేశాంగ విధానంలో ఏర్పడ్డ సంక్షోభాన్ని సూచిస్తున్నది. అధ్యక్షుడు నిక్సన్ కంబోడియాలోకి తమ సైన్యాలను పంపక ముందు ఆసియా రాజ్యాల మధ్య విశాల అభిప్రాయం ఏదీలేదు. ఇరవై రాజ్యాలు సమావేశం కావాలని ఇండోనీషియా ప్రతిపాదన చేయడంతో రావని ఎలా చెప్పాలా అన్న సమస్య భారత్‌కు వచ్చివడింది. నిక్సన్ కంబోడియాలోకి సైన్యాలను తరలించడంతో భారత్‌కు ఈ సమస్య తీరిపోయింది. కొలంబో సమావేశ ఫలితంగా తటస్థవైఖరి అసియా కూటమి ఒకటి ఏర్పడాలన్న ఉద్దేశం తలెత్తింది. నిబంధరాజ్యాలు డార్ ఎస్ సలాంలో సమావేశమైనప్పుడు ఈ ఉద్దేశం పెరిగి పెద్దది కావడంతో కొలంబో సమావేశం జరిగింది.

జకర్తా సమావేశం ఏర్పాటైన తీరును బట్టి చూస్తే భారత్ ఆ సమావేశానికి వెళ్ళకుండానే ఉండాలి. కాని తొలి ప్రతిపాదన వట్ల భారత్ చూపించిన సంకోచం, సమావేశాన్ని తన ఉద్దేశాల ప్రచారం మలుచుకోలేకపోవడం, ప్రారంభ దశలోనే దానిని పదిలించుకోలేకపోవడం భారత్— ఇండోనీషియా సంబంధాలపై దెబ్బ తీస్తున్నాయి. భారత్‌కు ఇండోచైనా సంక్షోభం విషయంలో ఒక విధానం లేకపోవడమే కాదు. ఇండోనీషియా ప్రతిపాదనకు ఎటువంటి జవాబు చెప్పాలో తన మనస్సు తనకే తెలిసినట్లు కనబడదు.

ఆసియాలోని సంక్షోభంపై చర్చించుకోవడానికి ఆసియా దేశాలను సమావేశపరచడానికి తీసుకున్న చొరవ కొరగాకుండా పోయిందంటే ఆ తప్పు కొంత ఇండోనీషియా మీదే ఉన్నది. సమావేశ ప్రతిపాదన చేసే ముందు ఆసియా రాజ్యాలలో తగు సంప్రతింపులు జరపడానికి అట్టే కృషి జరగలేదు. కంబోడియా పరిణామాలతో మలేషియా, థాయిలాండ్ వంటి చిన్నరాజ్యాలలో కలిగిన భద్రత లేదనే భావాన్ని భారత్ తక్కువగా అంచనా వేసుకుని ఉండవచ్చును. కొంతవరకు జకర్తాకు కూడా ప్రమాదం వాటిల్లినట్లు అనిపించింది. ఆసియా వలుకు బడిని పంపిణీచేయడానికి జకర్తా తహతహలాడింది. ఇండోచైనా వ్యవహారాల్లో తన మాటకు విలువ ఉండాలని జకార్తా ఇండోనీషియా ప్రతిపాదనకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. కాని జకర్తా ప్రతిపాదనకు అమెరికా ప్రోత్సాహం ఉన్నదనే మాటకు విదర్శనం కనబడదు.

పోయినేడు భారత్ బడులు వెన్నాల్రి వచ్చిన సమావేశాల్లో జకర్తా సమావేశం నాలుగవది అవుతుంది. మిగతా మూడు సమావేశాలు రాబత్, జెద్దా, దార్ ఎస్ సలాం సమావేశాలు. పాత అలవాటు ప్రకారమే, నేడేశి రాజకీయాలపై తక్షణ ప్రభావాన్ని చూపించే విదేశాంగ విధానానికి సంబంధించిన సమస్య మీదికి వచ్చినప్పుడు మాత్రమే తాను చొరవ తీసుకోగలనని భారత్ మరొక్కసారి ఋజువు చేసుకున్నది. కంబోడియా సంఘటనలు ప్రపంచం మీదికి విరుచుకు పడ్డాయి. కాని ఈ సంక్షోభాన్ని గురించి తోటి ఆసియా రాజ్యాలతో సంప్రదించడానికి భారత్ ఎటువంటి అసక్తిని చూపించలేదు.

కంబోడియా సంక్షోభం పట్ల భారత్ ప్రదర్శించిన తీరు అగ్నేయాసియా పట్ల భారత విధానంలో మార్పు వచ్చినట్టు కూడా సూచిస్తున్నది. మాతృభూమి అగ్నేయాసియాలో ఉత్తరదిశోన్మాద ప్రబల స్థానం వహించి తీరుతుందనే ఉద్దేశం భారత్‌లో వున్నాయి. అయితే తమ దేశం చుట్టూ యుద్ధం సాగుతూ వుండగా, దాన్ని తన దేశంలో ప్రవేశించియుకుండా నేర్పుతో తప్పించుకుంటూ వచ్చిన శ్రీ సీహనోక్ రాకుమారుని నేర్పును, మెచ్చుకొనకుండా ఎవ్వరూ వుండలేరు. తన దేశం యొక్క ఆసక్తులను బట్టి ఆయన తన విదేశాంగ విధానాన్ని ఎప్పుకుంటూ వచ్చారు. చివరికి ఉత్తరదిశోన్మాదం, దక్షిణోన్మాదాలకు వ్యతిరేకంగా ఆ విధానాన్ని ఆయన మెహరించినప్పుడు, అది ఆయన పతనానికి దారి తీసింది.

శ్రీ సీహనోక్ రాకుమారుడు ప్రిన్సుల్ విశ్రాంతి తీసుకుంటూ వుండగా, కంబోడియాలో ఉత్తరదిశోన్మాదం, దక్షిణోన్మాదం పెరిగి పెద్ద వ్యాఖ్యానంగా నిల్చిపోతున్నది. ఈ విధాన నిర్ణేతలు ఒక్క సంవత్సరంలో చాలా భాగాన్ని ఎవరో ప్రతిపాదించిన సమావేశాలను గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతోనే వెళ్లదీసివేశారు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

శ్రీ ఎస్. నిహాల్ సింగ్

శ్రీమతి ఇందిరాగాంధి నేతృత్వంలో ఇండియా ఎటువంటి ఫలితాలను తెచ్చి పెడుతుందో భారత విధాన నిర్ణేతలు పూర్తిగా అర్థం చేసుకున్నారో, లేదో ఇంకా స్పష్టం కాలేదు. అర్థం చేసుకుని ఉంటే వారు భారత విదేశాంగ విధానంలో ఇది గట్టి మార్పును సూచిస్తుందని గుర్తిస్తారు. ఉత్తరదిశోన్మాదం వంటి ప్రబల ప్రాంతీయ రాజ్యం కాగల శక్తి ఉన్న రాజ్యం శ్రేయస్సుకు కంబోడియా వంటి చిన్నరాజ్యాల స్వాతంత్ర్యాన్ని బలిపెట్టి వచ్చినప్పుడు న్యూఢిల్లీ ప్రమత్త ఆలోచనా దోరణి ఉన్నది. ఇంత వరకు భారత విధానానికి, చిన్నదేశాల సుస్థిరతకు, స్వాతంత్ర్యానికి దోహదం ఇవ్వడం భారత్‌కు శ్రేయస్కరం అనే భావం ఆధారంగా ఉంటూ వచ్చింది.

దేశంలోని ప్రమత్త రాజకీయ పరిస్థితి, శ్రీమతి గాంధీ మైనారిటీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న విషయం భారత విదేశాంగ విధానాన్ని నిర్వహించడంలో ఎంతవరకు ప్రభావాన్ని చూపిస్తాయి? దేశం యొక్క విదేశాంగ విధానంపై వ్యవధి సంఘటనలు కొంతవరకు తప్పనిసరిగా తమ ప్రభావాన్ని చూపిస్తాయి. ఉదాహరణకు తీవ్రవాదం వేపు మొగ్గుతున్న విదేశాంగ విధానానికి దోహదమిచ్చి భారత రాజకీయాలలో మధ్యే మార్గానికి వామపక్షంలో ఉంటూ పలుకుబడిని సంపాదించుకోవాలని శ్రీ దినేష్‌సింగ్ వాంఛిస్తున్నారంటే అది శ్రీమతి గాంధీ కాంగ్రెసు లేదనిపిన కొత్త వివాదాల ఫలితం. కాని భారత్ తన విదేశాంగ విధానాన్ని నిర్వహించడంలో చొరవ, సాహసం బొత్తిగా చూపించలేక పోయిందంటే అందుకు వ్యవధే సంఘటనలే పూర్తిగా జవాబుదారీ కావు.

ఆసియాలో, ఆఫ్రికాలో, ఇండోనీషియాతో సహా అనేకదేశాలకు ఆర్థికమైనవి, రాజకీయమైనవి ఎన్నో సమస్యలు ఉన్నాయి. అయినా ఆ దేశాలు ఎక్కువ ప్రయోజనకరంగా తమ విదేశాంగ విధానాలను రూపొందించుకోగలుగుతున్నాయి. తమ జాతీయ శ్రేయస్సుకు కృషి చేయగలుగుతున్నాయి. ఇండోనీషియన్న సమావేశం త్రుంచి వేయబడింది. జరిగిన సంఘటనలు దానిని కప్పి వేయడం వారి దురదృష్టం. అగ్రరాజ్యాలు తన జాతీయ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రవర్తిస్తున్నప్పుడు ఇతర రాజ్యాలు చేయగల కృషికి తప్పనిసరిగా అవరోధాలు ఉంటాయి.

* * *

ఇండోచైనా రాజ్యాలలో అమెరికా ఎందుకు ఈ విషమ స్థితిని తెచ్చిపెట్టింది. ఈ ఇండోచైనా రాజ్యాల కర్కశమైన, దుఃఖభాజనమైన ఇటీవలి భాగదేయాన్ని గురించిన పరిచయం వున్న వారికి ఎవరికైనా సరే, కంబోడియాలో శ్రీ సీహనోక్ రాకుమారుని పదభ్రష్టుణ్ణి చేసిన పరిస్థితులలో అమెరికా నాయకత్వానికి ఒక విచిత్రమైన, విపరీతమైన దైర్వీభావపరిస్థితి ఎదురైందని ఇట్టే అర్థం అవుతుంది. కంబోడియాలో ఉత్తరదిశోన్మాదాలు, దక్షిణోన్మాదాలు రాజ్యస్థానాలు వున్నాయి. అప్పటి నుండి కమ్యూనిస్టు గెరిల్లాలకు లోకరం ఆయుధాలు అందజేయబడుతున్న వనడంలో సందేహం ఏమీలేదు. అంతేగాక, ఆ స్థానాలు ఈ గెరిల్లాలకు విశ్రాంతి కేంద్రాలుగా, ఉల్లాస కేంద్రాలుగా గూడా వినియోగం అవుతూ వున్నాయి. ఖ్మార్లకు అమెరికా వారికి మొదటి పాఠిగా, కంబోడియాలో ప్రవేశించి ఆ స్థానాలు మీదకు పడినే వీలు ఒకటి అక్కడ ఏర్పడింది! అట్లా చేస్తే, యుద్ధం విస్తరించి, అందువల్ల ఏర్పడగల రాజకీయ పరిణామాలను ఎదుర్కొనవలసి వున్న స్థితి అక్కడ వుంది. ఈ పరిస్థితి ఖ్మార్ అప్పుడు శ్రీ నిక్సన్‌కు ఎదురైంది.

శ్రీ నిక్సన్ సైనిక రీత్యా లభించిన వీలును ఉపయోగించుకుంటా మనుకున్నారు. పెంటగాన్‌లో శాంతి చర్చలు ముందుకు జరగడం లేదు. సైగాన్ మీద కమ్యూనిస్టులు ఉత్తర వ్యూహంతో వచ్చిపడగల ప్రమాదం ఒకటి అధికం అవుతున్నది. ఈ పరిస్థితిలో శ్రీ నిక్సన్ తన సైనిక బలహీనతల్ని మాటవిన్నారు. జాతీయ భద్రతా నివేదికల పలుపాటించారు. కంబోడియా నిర్ణయం చేశారు.

కంబోడియాలో ఈ చర్యలు అల్పకాలికమైనవిగా ఉద్దేశింపబడినాయి. అయితే ఆ పరిస్థితిలో వున్న ప్రమాదం రోజురోజుకు అధికం అవుతున్నది. వియత్నాంలో దిగబడినట్లే, కంబోడియాలో గూడా అమెరికా దాపాబలం కూరుకుపోతుందా అనిపిస్తున్నది.

ఇండోచైనా రాజ్యాలలో ఖ్మార్ యుద్ధం విస్తరించడం భారతదేశానికి ఆందోళన కారణం అయిపోతున్నది. అది సహజం కూడాను. కంబోడియాలో సైనిక చర్యలు వాల్గొనారాలలో ముగించాలని శ్రీ నిక్సన్ పెట్టుకున్న కార్యక్రమాన్ని ఆయన అనుకున్నట్లు నెరవేరుతుందా అని న్యూఢిల్లీలో సందేహాలు లేకపోలేదు. శ్రీ సీహనోక్ రాకుమారుడు తన విదేశాంగ విధానాన్ని మార్చుకుంటూ, తమ దేశంలో ఉత్తర వియత్నామీల, వియత్కాంగుల ఉనికి విషయం గురించి తమ వైముఖ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ వున్న సందర్భంలో అమెరికన్లు ఆయనకు ఆయన షరతుల ప్రకారం మద్దతు ఇవ్వజూపినప్పుడు పట్ల ఢిల్లీలో ఒక విధమైన వివారణలో వుండి వుంది.

భారతదేశం, కంబోడియాల మధ్య కష్టాలు, నిష్ఠురాలు లేకపోలేదు. ఈ ఉభయ దేశాల సంబంధాలలో అటువంటి కష్ట నిష్ఠురాలు గతంలో చాలా తలెత్తి యొక్క వక్రోక్తి లక్షణం ఒకటి కనిపించి పోయింది. న్యూఢిల్లీ విదేశాంగ విధానం ఎటువంటి వాతావరణంలో పడి మూలుగుతున్నదీ చెప్పడానికి ఇది ఒక సూచన. భారత్ దేశం జకర్తాకు వెళ్లడం బాగుంటుంది అని సూచన చేయడం అంటే 'ప్రతీప వర్గానికి" చెందిపోవడం అన్నంత వాతావరణం అక్కడ రూపుకట్టింది.

ఈ వ్యవహారం అంతటి నుంచి భారత దేశం నేర్చుకోవలసిన గుణపాఠాన్ని నేర్చుకొనగలుతుందా? ఇప్పుడు అప్పుడు కంటే ముందు ఇండోనీషియాలో భారతదేశం తన సంబంధాలను బాగుపరచుకోవలసి వుంది. అంతేగాక ఈ జకర్తా సమావేశం వ్యవహారం నిబంధ రాజ్యాల అధినాయక సమావేశంపై మేఘాలు క్రమ్ముకుండా గూడా చూచుకోవలసి వుంది. ఆ సమావేశాన్ని అటువంటి పళ్ళత్వంలో ఇండోనీషియా ఏర్పాటు చేయడానికి పూనిక వహించడం ముఖ్యంగా కొన్ని ఆఫ్రికా రాజ్యాలకు వీకాకు కర్కశంనిచ్చినట్లు చెప్పబడుతున్నది. ఏమైనా భారత విదేశాంగ విధాన నిర్ణేతల పద్ధతుల మీద ఇది పెద్ద వ్యాఖ్యానంగా నిల్చిపోతున్నది. ఈ విధాన నిర్ణేతలు ఒక్క సంవత్సరంలో చాలా భాగాన్ని ఎవరో ప్రతిపాదించిన సమావేశాలను గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతోనే వెళ్లదీసివేశారు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

ప్రధానమంత్రి పిలుపునాలు

మైసూరు ఆర్థికమంత్రి విమర్శ

దండేలి, మే 11: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అనుసరిస్తున్నవిధానాలు, అమలు జరుపుతున్న కార్యక్రమాలు, దేశాన్ని కమ్యూనిజంచేసేగా నడుపుతున్నారన్న అభిప్రాయాన్ని కలుగ జేస్తున్నాయని మైసూరుఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే నిన్న ఆరోపించారు.

ఉత్తర కనరా జిల్లా సంస్థా కాంగ్రెస్ రాజకీయ మహాసభలలో శ్రీ హెగ్డే ముగింపు ఉపన్యాసమిస్తూ న్యాయ విభాగంపై నిందలు, ఆస్తి హక్కును హరించాలన్న ప్రతిపాదనలు, ప్రభుత్వంపై కమ్యూనిస్టుల ప్రభావానికి ఉదాహరణలని అన్నారు.

దేశాన్ని రాజకీయంగా సమస్యకంటే తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్న ఈ సందర్భములో రాజకీయాల జోలు ఏ విధంగా దేశానికి లాభదాయకం కాగలదో ఆశ్చర్యంగా వున్నదన్నారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: మే 12 మంగళవారం తిథి మంచిది. మధ్యాహ్నం గం. 3.17 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు. 13 బుధవారం మంచిదికాదు.

ప్రయాణాలకు: మే 12 మంగళవారం తిథి మంచిది. మధ్యాహ్నం గం. 3.17 వరకు నక్షత్రం మంచిది (వర్జ్యమానయోగం మంచిది). తరువాత మంచిదికాదు. (ఆనంద యోగం మంచిది). 13 బుధవారం తిథి మంచిదికాదు. సాయంత్రం గం. 6.22 వరకు నక్షత్రం మంచిదికాదు. (రాక్షస యోగం మంచిదికాదు.) తరువాత సామాన్యం. (చరయోగం మంచిదికాదు).

(వర్జ్యము, దుర్ముహూర్తము గమనించవలెను.)

జన్మదినఫలం: మే 12— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చాలా శ్రమమీద నెరవేరుతాయి. ఏ వ్యవహారంలోను విశేషమైన ఫలితాన్ని ఆశించడానికి అవకాశంలేదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది కాని ఇతరులు చేసిన పొరపాట్ల వల్ల మీకు శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

12 5 1970 మంగళవారం
శక సం. 1892 వైశాఖ 22

మేషం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థికవ్యవహారాల్లో మొగమాటాలు తగవు. దైవకార్యాలు నెరవేరుతాయి. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మరుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. మిత్రులకు సహాయం స్వారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. పుష్యమి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. పుబ్బా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. హస్త నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తిలో ప్రయోజనంగల వ్యక్తులను కల్పుకొంటారు. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్పుకుంటారు. విశాఖ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరతాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు లాభకరంగా ఉంటాయి. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కుంభం

వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

లేఖలు

మన మున్సిపాలిటీలు

ఆర్యా,

ఇటీవల మున్సిపాలిటీల పరిణతి, పరిపాలన గురించి మంత్రులు చేసిన ప్రసంగాలు, మీ పత్రికలో వ్రాసిన సంపాదకీయము చదువగా నాకు తోచిన కొన్ని మాటలు వ్రాయాలి అనిపించింది.

ఆంధ్రలో నిజానికి ప్రతి మున్సిపాలిటీ ఒక మురుగుపాడుగా తయారైనది అంటే అతిశయోక్తి కాదు. ఏ మంత్రిగారో వస్తున్నారన్న రోజున వీధులు తుడిపించడం మందులు జల్లడం అర్భాటంగా చేయడం తప్పితే నిత్యకృత్యంలో దిన చర్య సక్రమంగా జరుగుటలేదు. ఇందుకు తోడు స్వీపర్లు మాటిమాటికి బంద్‌లు చేస్తుంటారు. అధికార్లు, నౌకర్ల మధ్య ఒక సామరస్య భావం లేదు. విధి నిర్వహణలో ఎవరికీ ఒక బాధ్యత పరమార్థం గోచరించదు. ఎన్నికల నాడు కవున్సిలర్‌అవడానికి చూపిన ఉత్సాహం, పట్టుదలలో శతాంశం కూడాబాధ్యతా నిర్వహణలో చూపించరు. ప్రతి మున్సిపాలిటీకు సిబ్బంది అధికభాగం ఉండుటవల్ల అవసరమైన పనులకు కావలసిన సొమ్ము మిగులదు. ఇదంతా వ్యవస్థా నిర్మాణంలోని లోపం వల్ల ఏర్పడుతోంది. ఇల్లు చూచి ఎల్లారిని చూడమని ఒక సామెత. మన పరిపాలనా విధానానికి ఈ మున్సిపాలిటీలు మచ్చుతునకలు. దేశంలో అరాజకత్వం విజృంభించి దుష్ట శక్తులు వినయతాండవం చేస్తున్నట్లే ప్రజల విధులు అనేక విధాల దుర్వినియోగం, వ్యర్థం అవుతున్నట్లే ఈ మున్సిపాలిటీలున్ను ఒక రకమైన అవ్యవస్థకు పాల్పడినవి. ఇంతకు, ఇవి క్రిందిమండి మీది వరకు ఒక పార్టీ సిద్ధాంత ప్రాబల్యాలతో అధికారవ

రాష్ట్ర వార్తలు

పరకాలలో విశ్వ హిందూపరిషత్ శాఖ

పరకాల, మే 11: శ్రీరామనవరాత్ర్యుత్సవ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ జిల్లా కార్యదర్శి శ్రీ రామర్తి శివరావు పరిషత్ ఆశయ, లక్ష్యాలు, కార్యక్రమాలను వివరించారు. శ్రీ పోర్వల విశ్వనాథశర్మ హిందూమత ప్రాశస్త్యం గురించి, హిందూ ధర్మ పునరుద్ధరణ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక పరిషత్ కార్యవర్గం ప్రకటింపబడింది. శ్రీ పొట్లపల్లి కేశవరావు (అధ్యక్షులు) శ్రీ బి. శివానందం (కార్యదర్శి), శ్రీ పి. జనార్దనరావు సంయుక్త కార్యదర్శి) డా. కె. బి. రాజ(కోశాధికారి).

శ్రీయుతులు చెనుమల్ల ఉప్పలయ్య, దేవరకొండ ఈశ్వరయ్య, పావుసెట్టి నరసింహరామయ్య, రాపాక వెంకటపతిశాస్త్రి మొదలగు వారు సభ్యులుగా కార్యవర్గం ఏర్పడింది.

శ్రీ శివానందం వందన సమర్పణ చేశారు.

హరిజనవాడలో రామకల్యాణం

తాడేపల్లిగూడెం, మే 11 : వానపల్లిగూడెం, హరిజనపేటలో స్థానిక విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ వి. వి. కె. వచ్చిదానందం శ్రీరామనవమి కళ్యాణోత్సవము జరిపిన హరిజన దంపతులకు సూతన వస్త్రములు బహూకరించబడినవి.

శ్రీరామ నవమి హిందూ మత ప్రాశస్త్యమును గూర్చి జిల్లా వ్యాపక శ్రీ దినవహి వీర్రాజు, వి. రామజోగి ప్రసంగించారు.

ఈ ఉత్సవానికి పరిషత్ కార్యదర్శి శ్రీ వడుగు రామజోగి, సంయుక్త కార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణ, హరిజనులు, తదితరులు హాజరైనారు.

పరిషత్ కమిటీ సభ్యులుగా యూ దిగువ వారిని ఎన్నుకుని, కమిటీని విస్తృతం చేశారు.

శ్రీయాలి ఆంజనేయులు (ఉపాధ్యక్షులు) శ్రీ దానాజీపురరావు సహాధనరావు, శ్రీ పాలేటి వెంకటస్వామి, శ్రీ చలంచర్ల గుప్తేశ్వరరావు, శ్రీ ఆలపాటి శ్రీరామమూర్తి, శ్రీ ఎలిపెట్టి నారాయణమూర్తి సభ్యులు (స్వ. వి)

రేచెర్లపేటలో రామాలయం

కాకినాడ, మే 11 : స్థానిక అరుంధతీయ సంఘ సభ్యులు రెచర్లపేటలో నూతనముగా నిర్మించిన శ్రీ సీతారామాలయమునకు శ్రీరామ నవమినాడు శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు ప్రారంభోత్సవము గావించారు. ఈ ప్రారంభోత్సవ సభకు స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీపాత్రుడు రామనామ వైభవాన్ని వివరించారు. చైర్మన్ శ్రీరమణమూర్తి మాట్లాడుచు పునీతుడు కావడానికి రామనామ స్మరణ ఏకైక మార్గమన్నారు. శ్రీ జ్ఞానానందకవి కులముల పుట్టు పూర్వోత్తరముల వివరించారు. శ్రీ పద్మనాభశర్మ పురపాలక సంఘ సభ్యుడు శ్రీ బాసర అప్పలస్వామిలు ప్రసంగించారు. శ్రీ ధనరాసి రంగారావు వందన సమర్పణ గావించారు.

వేలేరులో మస్తుల శిక్షణ కేంద్రం

నూజివీడు, మే 11 : విజయవాడ మహిళా సంక్షేమ శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీమతి పసిరెడ్డి సీతాదేవి వేలేరు గ్రామంలో పద్మావతి మహిళా మండలి ఆధ్వర్యమున నూజివీడు సంచాయితీ సమితి వారిచే నిర్వహింపబడు దుస్తుల తయారీ శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్ర నిర్వహణకు సమితిరు.4,200 ఖర్చుచేస్తుంది. 25మంది మహిళలకు శిక్షణ ఒక సంవత్సరముపాటు యిస్తారు. మహిళా సంక్షేమ విస్తరణాధికారిణి శ్రీమతి ఆర్. రాజ్యలక్ష్మి లూ మహిళా సంఘమును స్థాపించి, రిజిస్టరు చేయించి, యీ కేంద్రము నెలకొల్పుటకు కృషి చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఆళ్ల అప్పారావు సభకు అధ్యక్షత వహించారు. కృష్ణా జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి కె. కృపావేణి నూజివీడు బి. డి. ఒ. శ్రీ కె. పి. గురువు చార్యులు ప్రసంగించారు.

తాడేపల్లిగూడెంలో మత్స్య జయంతి

తాడేపల్లిగూడెం, మే 11 : శ్రీ శారదా గ్రంథాలయంలో అధ్యాత్మిక బృందం వారి ఆధ్వర్యమున మత్స్య జయంతి ఉత్సవము జరిగింది. సభకు శ్రీ కణ్వపురి సీతారామశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ తాడూరి రాధాకృష్ణరావు వీణపై వేదమంత్రములను పలికించుటలో సభ ప్రారంభమయింది. శ్రీ పెడగుంట రామజోగి శ్రీనివాసరావునుని శిలా దశేవముల గూర్చి ప్రసంగించారు. కార్యక్రమ నిర్వాహకులు శ్రీ పోన్నలగడ్డ సత్యనారాయణ మత్స్యావతార కథా శ్రవణం చేశారు. శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

కాకినాడలో అప మృత్యువు

కాకినాడ, మే 11 : కాకినాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి సమీపస్థుడు కాకినాడ పురపాలక సంఘపు తెవన్యూ అధికారి శ్రీ వింతా ధర్మారావు మున్సిపల్ ఆఫీసు ఆవరణ పార్కులో వి 4 అడుగుల లోతుగల నీటికుండలో ఊపిరి బిగపట్టి 30 నిమిషములు శవము వలె విటిపైన పరుండి వేసిన ఆసనము ప్రేక్షకులను విస్మయ పరిచినది. ఇ కమిషనరుగా నీరు పున్న ఎడల నీటిలో నిలబడగలనని, పద్మాసనము వేసి కూర్చొని గలనని చెప్పి యిటు వంటి అసనములవలన దేహారోగ్యము పెంపొందునని ఆయన చెప్పారు.

భద్రాద్రిలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

భద్రాచలం, మే 11 : ఇక్కడ శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన ప్రథమ వార్షికోత్సవములు పూర్తి అయినాయి.

ముగింపు కార్యక్రమంలో శ్రీ ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యంశర్మ(రాజమండ్రి) గాత్రం, శ్రీ అన్నవరపు రామస్వామి వైలిన్, వి. కమలాకర్ మృదంగం, మోటూరు తిరుపతిస్వామి (కంజిర) లతో పాటకచ్చేరి జరిగింది.

శ్రీ త్యాగరాయ ఉత్సవ కార్యక్రమములలో ఈ సంవత్సరం పలు ప్రాంతముల నుండి కళాకారులను పిలిపించబడి సన్మానములు జరిపారు.

గాత్ర కచ్చేరీలు కుమారి ఎస్. సుబ్బలక్ష్మి బృందం,ఎస్. సి. వి. జగన్నాథాచారి,కోలాహలం నరసరాజు, సి. హెచ్. ఈశ్వరమ్మ, పాలూరి మధుసూధనరావు, రాధా జయలక్ష్మి (సదరామ), ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మలు పాల్గొన్నారు.

శ్రీ తిరువళ్లూరు సుబ్రహ్మణ్యం (నాదస్వరం) సేకు హుస్సేన్ పార్టీ (నాదస్వరం) సేకుహుస్సేన్,కాకాని భద్రాచలంపాల్గొన్నారు.

మృదంగ విద్వాంసులు శ్రీయుతులు కొవ్వూడి సీతారాం, వి. కమలాకర్.

తబలా విద్వాంసులు ఎ. రామ మోహన శర్మ.

వయలిన్‌విద్వాంసులు శ్రీయుతులు అన్నవరపు రామస్వామి, పురింగంటి పుటుసోత్తమాచార్యులు, తదితర్లు పాల్గొన్నారు.

బోడిపాడు పంచాయితీ భవనం

గుంటూరు, మే 11 : అమృతలూరు పంచాయితీసమితిలోని బోడపాడు గ్రామంలో నిర్మించిన పంచాయితీ భవనానికి గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. గ్రామస్థుల సహకారంతో పంచాయితీ నిధులతో భవనాన్ని నిర్మించారు.

శ్రీ యడ్లపల్లి ఉమామహేశ్వరరావు కలెక్టరు ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

బహిరంగ సభకు శాసన సభ్యులు శ్రీ మన్నె చినవాగయ్య అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు ప్రసంగించారు.

సర్పంచ్ శ్రీ వై. ఉమామహేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

చిలుకూరివారిగూడెం పాఠశాల వార్షికోత్సవం

వైలవరం, మే 11: చిలుకూరివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం యిటీవల జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు సభకు అధ్యక్షతవహించారు. ఉన్నత పాఠశాలఏర్పాటుకు కృషి చేస్తానని హరిజనుల యిండ్ల స్థలాల కోసం కూడా పని చేస్తానని ఆయన వాగ్దానంచేశారు.

శ్రీ టి. పద్మనాభరావు, శ్రీ కె. సీతారామమూర్తి, శ్రీ టి. ఎస్. శాస్త్రి, శ్రీ జి. సుబ్బారావు, శ్రీ కృష్ణారావులు ప్రసంగించారు.

బాలబాలికలకు బహుమతులు శ్రీ సుబ్బారెడ్డి అందజేశారు.

శ్రీ కృష్ణదాసు వందన సమర్పణ చేశారు.

కపిలేశ్వరపురం పశుగణాభివృద్ధి కేంద్రభవనం

కపిలేశ్వరపురం, మే11: కృష్ణా జిల్లా కపిలేశ్వరపురంలో నూతనముగా నిర్మించిన పశుగణాభివృద్ధి కేంద్రము, పాలసేకరణ నూతన భవనమునకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. జి. రంగా ప్రారంభోత్సవం గావించారు. శ్రీ గాతులచున్న యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ వంకర సత్యనారాయణ, శ్రీ కొల్లిపర సూరెయ్యలు ప్రసంగించారు.

పశు సంపద రైతుల ఆర్థికాభివృద్ధికి, జీవ అవున్నత్యమునకు పునాది వంటిదని శ్రీ రంగా అన్నారు.

సర్పంచ్ శ్రీ కొల్లిపర సత్యనారాయణ,శ్రీ లంకా తాతయ్యల ఆధ్వర్యమున గ్రామ ప్రజల విరాళంతో భవన నిర్మాణం జరిగింది.

శ్రీ హెచ్. ఆర్. శాయోజీరావు వందన సమర్పణ చేశారు.

కరీంనగర్ సాయం పాఠశాల విద్యార్థి సంఘం

కరీంనగర్, మే 11: శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ పాయం కళాశాల, కరీంనగర్ విద్యార్థి సంఘ ఎన్నికలలో ఈ క్రింది వారు కార్యకర్తలుగా ఎన్నుకొనబడినారు:

అధ్యక్షుడు: శ్రీ ఎ. అయిలయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎ. ఆనందరావు, కార్యదర్శి: శ్రీ పి. నరేందర్, సంయుక్త కార్యదర్శి: శ్రీ జి. సుధాకర్, సాంస్కృతిక కార్యదర్శి: శ్రీ పి. శ్రీనివాసులు.

రాజోలు గాలిపోన్నత వాణిశాల వార్షికోత్సవం

రాజోలు, మే 11: రాజోలు బారికోన్నత పాఠశాల వార్షికోత్సవము ఇటీవల జరిగింది. రాజోలు అర్బన్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ మన్న నారాయణరావు పతాకావిష్కరణ జరిపారు. రాజోలు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం సభకు అధ్యక్షత వహించారు. కుమారి కె. శశికళ పెద్దలకు స్వాగత సన్మానములు సమర్పించింది. స్థానిక స్టేటు బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఎం.వి.ఎస్. వాజపాయి నాటక కళను గురించి, శ్రీ చావలి సత్యనారాయణమూర్తి బాలికలు ఆలవరచుకొనవలసిన నీతి నియమములు భగవత్ భక్తిని గురించి, డాక్టరు వై.వరావు సుప్రహ్మణ్య శాస్త్రి ధర్మములను గురించి ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయిని కుమారి జి. ఎస్. పద్మావతి పాఠశాల నివేదికను సమర్పించారు. శ్రీమతి డాక్టర్ పుష్పముఖి బహుమతి ప్రదానం గావించారు. రాజోలు సర్పంచ్ శ్రీ దారపురెడ్డి వెంకట్రామయ్య స్కూల్ కాంపౌండ్‌కు సిమెంటు రూ. 10 లోపలు బహుమతి ఒసంగగలమని వాగ్దానము చేశారు. (స్వ.వి.)



గుడివాడలో విశ్వభారతి విద్యానికేతన్ ప్రథమ వార్షికోత్సవం 6 వ తేదీ సాయంత్రం జరిగింది. శాసనమండలి అధ్యక్షులు శ్రీ పీడతం రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ చిత్రంలో రాష్ట్రమంత్రి అనగాని భగవంతరావు, కోగంటి రాజబాపయ్యగారలను చూడవచ్చు

విద్యా నిర్వహణ పద్ధతిలో మార్పు రావాలి

శాసనమండి అధ్యక్షుని విజ్ఞప్తి

గుడివాడ, మే 11: విద్యానిర్వహణ పద్ధతిలో మార్పు రావాలని, దేశంలో ప్రాథమిక విద్యను నిర్బంధంగావించాలని శాసన మండలి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి యిక్కడి విశ్వభారతి విద్యానికేతన్ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

విద్యావంతులు నిరుద్యోగులు కాకుండా వారికి తగిన ఉపాధి కల్పించాలని అన్నారు. విద్యానికేతన్‌లో సంపన్నుల బిడ్డలకేకాక సామాన్యుల బిడ్డలకు కూడా విద్యనుకాశాలు ఉండాలన్నారు.

విద్యానికేతన్ విద్యా పద్ధతులను మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ప్రశంసించారు. ప్రయివేటు సంస్థలలో విద్యాబోధనలో కొంత శ్రద్ధ గోచరిస్తున్నదని అన్నారు.

నిర్వాహకులలో సంఘ వ్యతిరేక దోరణులున్నాయని కండిస్తూ, సంఘాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయునిగౌరవించవలసినఆవశ్యకతను డా.యెర్నేని వెంకటేశ్వరరావు వివరించారు.

ప్రస్తుత విద్యావిధానంవల్ల తల్లిదండ్రులు కూడా అసంతృప్తి పడుతున్నారని శ్రీ కోగంటి రాజబాపయ్య అన్నారు.

శ్రీ రంగారెడ్డి, శ్రీ భగవంతరావులుకువిద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. వి. కోటేశ్వరరావు స్వాగత సత్రాలు సమర్పించారు.

సంస్థ వ్యవస్థాపకులు శ్రీ పాటూరి శ్రీమన్నారాయణ వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీమతి వల్లభనేని కమలకుమారి (శాసన మండలి సభ్యురాలు) బహుమతి ప్రదానం చేశారు.

ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి

కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాల్లోకి పర్మిట్లు

బందరు, మే 11: పరిపాలనా సౌకర్యార్థ క్రింద మిల్లర్లు క్వింటాళ్‌కు రు 10 వంతున చెల్లించేపక్షంలో రాష్ట్రేతర ప్రాంతాలకు బియ్యం ఎగుమతిచేసికొనేందుకు మిల్లర్లకు పర్మిట్లు జారీ చేయవలసివచిగా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

సర్చార్జి చెల్లించి మిల్లర్లు కలెక్టర్లను కోరితే, వెంటనే వారికి పర్మిట్లు యివ్వడం తుందని యిక్కడి సివిల్ సప్లయిస్ అధికారుల ద్వారా తెలుస్తోంది.

తమవద్ద నిల్వవున్న తుపాను దెబ్బతిన్న బియ్యాన్ని ఆహార సంస్థ కొనకపోవడం వల్ల యీ బియ్యం అమ్మకాన్ని గురించి కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లా మిల్లర్లు కోర్టులో రిట్ దరఖాస్తులు దాఖలు చేయగా కోర్టువారు మిల్లర్ల తరపున తీర్పు యిచ్చారు. యీ బియ్యాన్ని రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతిచేసికోవడానికి మిల్లర్లకు పర్మిట్లు యివ్వవలసినదిగా కోర్టువారు రెవెన్యూ బోర్డును ఆదేశించారు. (స్వ.వి.)

—:o:—

సభ - సమావేశాలు

12వ తేదీ సాయంత్రం 4—30 గంటలకు విజయవాడ అబ్బిపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామివారి కళ్యాణ మంటపంలో శ్రీ కొప్పరపు సీతారాము ప్రసాదరాయకవి అష్టావధానం జరుగుతుంది.

విజయవాడ వార్తలు

ఆంధ్రటీచరియల్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గం విజ్ఞప్తి

విజయవాడ, మే11: ఆంధ్ర ట్యుటోరియల్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గం గుంటూరులో శ్రీ ఎల్. చిరంజీవిరావు అధ్యక్షతన సమావేశమై ఇటీవల జరిగిన ఆంధ్ర మెట్రిక్ న్యూ రెగ్యులేషన్స్ పరీక్షలో చాలమంది విద్యార్థులు లెక్కల పేపరు చాలా కష్టంగా ఉందని అందువల్ల ఆ పరీక్షలో తప్పటం వల్ల మొత్తము పరీక్ష తప్పకుండా చూచి విద్యార్థులకు న్యాయం కలుగజేయాలని విశ్వవిద్యాలయంవారిని కోరుతూ తీర్మానించారు.

పరీక్షా పత్రాల గురించి ఈ సమావేశములో సుదీర్ఘమైన చర్చ జరిపారు.

జనరల్ లెక్కల ప్రశ్నా పత్రములు తప్ప మిగతా పరీక్షా పత్రాలన్నీ బాగానే ఉన్నాయని, లెక్కల పత్రంలో లెక్కలన్నీ కటినంగాను, క్లిష్టంగాను ఉన్నాయని విమర్శించారు. చాలా లెక్కలలో రెండు మూడు సూత్రాలు ఇమిడి ఉన్నాయని, తెనుగులో చేసిన తర్జుమాలు అంకెలు కొన్ని తప్పులున్నాయన్నారు. సిలబసులో లేని లెక్కలు కొన్ని ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్ల చాలమంది విద్యార్థులు లెక్కలు చేయలేక పోయారని ఆ తీర్మానంలో వివరించారు.

జ్యోతిబాల మందిర్ వార్షికోత్సవం

విజయవాడ, మే11 : విద్యార్థులు వేదగ్రంథ విషయాన్ని అర్థం చేసుకోటానికి ప్రయత్నించటం లేదని ఉపాధ్యాయులుకూడా పాటాన్ని కొన్ని ప్రశ్నల క్రింద విభజించి ఆ ప్రశ్నలకు సమాధానాలను బట్టిపెట్టిస్తున్నారని ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎస్.సి హెచ్. సత్యనారాయణ ఆరోపించారు.

జ్యోతిబాలమందిర్ వార్షికోత్సవ సభకు శ్రీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

రోటరీ అడిటోరియంకు సమీపంలో ప్రభుత్వంవారు పంజారు చేసిన స్థలములో ఈ వార్షికోత్సవ కార్యక్రమం నూతనోత్సాహంతో నిర్వహించబడింది.

జ్యోతి బాలమందిర్‌ను నిర్వహిస్తున్న జ్యోతి విద్యాసంస్థ పాలకవర్గ అధ్యక్షులు శ్రీ డి. సిద్ధయ్య స్వాగతంపలుకుతూ, ఏర్పాటు సంవత్సరం వార్షికోత్సవంనాటికి జ్యోతి బాల మందిర్‌కు స్వంతభవనం ఏర్పడగలదని ఆశించారు.

జ్యోతిబాల మందిర ప్రిన్సిపల్ కమారి వి.లక్ష్మి వార్షికనివేదికసమర్పిస్తూ 1964 లో 125మంది విద్యార్థినీవిద్యార్థులతో ప్రారంభమయిన ఈ విద్యాసంస్థలో ఇప్పుడు విద్యార్థుల సంఖ్య 500 వరకు పెరగటమే గాక 1968 లో కృష్ణాలంకలో మరొక విద్యాలయాన్ని స్థాపించగలిగినట్లు, జ్యోతి విద్యాసంస్థలు విజయవాడ, ఇబ్రహీంపట్నం, హైదరాబాద్ నగరాలలో ఇటువంటి విద్యాలయాలు నిర్వహిస్తున్నారని వార్షిక నివేదికలో పేర్కొన్నారు. 68—69 సంవత్సరంలో 1000 గజాల స్థలం ఈ సంస్థకు విరాళాలు చేయబడినట్లు.

శ్రీ వెంటూరు గోపాలకృష్ణ ప్రసంగించిన తరువాత శ్రీ కవిరాజమోహన్ బహుమతి ప్రదానం చేశారు.

విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు సంగీత, నృత్య, నాటక, నిరోధ ప్రదర్శనం చేశారు.

సత్యాగ్రహంలో స్థానిక స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ యలమంచిలి నారాయణరావు కూడా పాల్గొన్నారు.

శ్రీ యస్. శంకరరావు వందన సమర్పణ చేశారు.

అగ్నిగుండాలలో రాగి, సీసం నిల్వల అభివృద్ధి పథకం

హిందూస్తాన్ రాగి అభివృద్ధి సంస్థచే అమలు

గుంటూరుజిల్లాలోని అగ్నిగుండాలలో రాగి సీసం గనులు సమృద్ధిగా వున్నట్టు భారతి భూగర్భ సర్వే శాఖ కనుగొన్నదని అధికారపూర్వకంగా తెలియజేయబడింది.

బండలమొత్తు, నల్లకొండ, టూకొండ బ్లాకులలో దాదాపు 65.70 లక్షల టన్నుల రాగి, 106.20 లక్షల టన్నుల సీసం నిల్వలు ఉన్నాయని పేర్కొనబడింది.

ఈ ప్రాంతంలోని బండలమొత్తు రాగి, సీసం గనుల అభివృద్ధి అవకాశాలను గురించి హిందూస్థాన్ రాగి అభివృద్ధి సంస్థ ప్రాథమిక పరిశీలన జరిపింది. 6500 మీటర్ల లోతున త్రవ్వకాలకు పథకం తయారు చేశారు. 11.20 లక్షల టన్నుల సీసం ఇక్కడ లభించ గలదని భావించబడుతున్నది.

బిహార్‌లో సింగ్‌భూమ్ జిల్లాలోని రాఖా రాగి నిల్వల అభివృద్ధికి కూడా పథకాలను హిందూస్థాన్ రాగి ఉత్పత్తి సంస్థ రూపొందిస్తున్నది. 7.41 కోట్ల రూపాయలు ఖర్చులో ఏటి అభివృద్ధికి సంబంధించిన పథకం ప్రాథమిక దశను ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది.

సమావేశాల పరిశీలన కార్యక్రమం

బందరు, మే 11: ఇక్కడకువాలుగు వైపుల దూరంలోగల రామరాజపాలెంలో సమాజవాయువు కొద్దిగా పరిశీలనార్థం డెప్రోడూస్ సంపారు. సమాజవాయువు లభిస్తున్న ఆ కిన్నెలను మూసివేశారు.

పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాలలో జరిగే కార్యక్రమం పూర్తి అయిందని ఎస్. పి. సమాజవాయువు పరిశీలన బృందం నాయకుడు శ్రీ ఇ. వి. రమణ చెప్పారు. (స్వ.వి.)

కొత్తగూడెంలో నిరాహార దీక్షలు

ప్రత్యేక రాష్ట్ర సాధనకు

కొత్తగూడెం, మే 11 : తెలంగాణా ప్రజా సమితి పిలుపు ననుసరించి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు జరుగుతున్న పోరాటంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలో రెండు శిబిరాలలో పంతులవారి నిరాహార దీక్షలు సాగాయి.

రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని సింగరేణి గనులకు చెందిన దాదాపు 16మంది నిరాహారదీక్షలలోపాల్గొనడం ఒకవిశేషం. ఈ సింగరేణి గని కార్మికులు బట్టుకు కార్మిక కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ పులిపాక రాజం నాయకత్వం వహించారు. కేంద్ర ప్రజాసమితి అధ్యక్షులు డా. ఎం. చెన్నారెడ్డి కార్మికులకు సమ్మెరసం అందించడంలో ఈ నిరాహార దీక్ష ప్రారంభమయింది. శ్రీ చెన్నారెడ్డి రెండు రోజులుగా ఇక్కడి బిల్లాలో పర్యటిస్తూ కొత్తగూడెం పట్టణంలో రెండు కొత్తగా నిరాహారదీక్ష శిబిరాలను సందర్శించారు.

డా. చెన్నారెడ్డి పట్టణంలో యిటీవల జరిగిన తెలంగాణా స్మృతి వీరుల స్మారక చిహ్నం శిలా ఫలకానికి పూలమాలలు వేశారు. రెండు నిమిషాలు గౌరవ సూచకంగా నిలబడ్డారు.

డా. చెన్నారెడ్డి సత్యాగ్రహ శిబిరం వద్ద హాజరయిన ప్రజల సమక్షంలో ప్రసంగిస్తూ, నిరాహార దీక్షల లక్ష్యం ప్రజలను ఉత్తేజితులను గావించడమేనని ప్రజాస్వామ్య లక్ష్యాలను ప్రతిబింబించడమేనని ప్రజలు ప్రత్యేక తెలంగాణా పోరాటంలో పునరంకితం కావడానికి ఉద్దేశించ బడినదే యీ నిరాహార దీక్షల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ధర్మదాయ భూములకు వినహాయింపు

అర్చకసంఘ నాయకుని విజ్ఞప్తి

తెనాలి, మే 11: "రాజస్థాన్, కేరళ ప్రభుత్వముల వారు కవులుదారీ చట్టము నుండి దేవాదాయ—ధర్మాదాయ భూములను మినహాయించిన విధముగనే ఆంధ్రప్రభుత్వము వారు కూడ మినహాయించవలెనని" తెనాలిలో ప్రభుత్వ ఆధ్వర్యమున నిర్వహింపబడుచున్న అర్చక పరీక్షల సందర్భములో జరిగిన అర్చకుల సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అర్చక కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దీవి రంగనాథాచార్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆహూతులకు శ్రీ ఆర్. శేషాచార్యులు స్వాగతం పలికారు.

రాష్ట్ర సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు సభను ప్రారంభిస్తూ అర్చకులెల్లరూ వారివారి ఆగమ శాస్త్రానుసారం సుశిక్షితులై అర్చక సర్వీసును సక్రమముగ నిర్వహింపవలెనని ఉద్బోధించారు. మే నెలలో జరుగనున్న రాష్ట్ర అర్చక కాంగ్రెస్ స్వర్ణోత్సవములను, అఖిలాగమ సదస్సును చేపాది అర్చక పోదరులు పాల్గొని జయప్రదమొనరించవలసినదిగాకూడా విజ్ఞప్తి గావించారు.

సభలో అర్చక సంఘ ప్రతినిధులు సర్వశ్రీ నందివెలుగు వెంకటేశ్వరశర్మ, సత్తెనపల్లి వేదయ్యశాస్త్రి, లొంపిచర్ల శ్రీనివాసాచార్యులు, దీవి హనుమంతాచార్యులు, కుందుర్తి సత్యనారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించిన పిదప పండితులను దుశ్శాలువలతో సత్కరించినారు.

శ్రీ జొన్నవాడ గంగాధరశర్మ వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

—:o:—

మొక్కపాటి నాగేశ్వరరావు వీణాగానం

విజయవాడ, మే 10 : క్రింటటిఆదివారం నాడు కనకదుర్గ కళాసమితి ఆధ్వర్యాన ఏర్పాటైన ప్రఖ్యాత సంగీత విద్వాంసులు శ్రీ చెంబై వైద్యనాథయ్యర్ కచేరి అనివార్య కారణాలవల్ల జరుగక ఆశాభంగం చెందిన సంగీత కళాభిమానులు ఆ స్థానంలో అప్పటికప్పుడు ఏర్పాటయిన వైణిక విద్వాంసులు శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు వీణా కచేరి విని సంతృప్తి పడ్డారు.

శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు హంసధ్వని రాగంలో 'వాతాపి గణపతింభజే' కీర్తనతో ప్రారంభించి శ్రీరాగంలో 'ఎందరో మహానుభావులు' ఘనరాగ పంచరత్న కీర్తన వాయించి, కళ్యాణి, ఖరహరప్రియ, కాంభోజి రాగాల ఆలాపనతో శ్రోతలను మంచెత్తించి, చివరలో తిల్లానా వాయించి, శ్రీ వెంకటేశ్వర ప్రభో గానంతో సమాప్తం చేశారు.

శ్రీ నాగేశ్వరరావు పాండిత్య ప్రతిభను ప్రశంసిస్తూ శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు ప్రసంగించారు.

శ్రీ మచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి వరి వయ వాద్యాలు పరికారు. శ్రీ కనకదుర్గ కళాసమితి ఏర్పాటు చేసిన ఈ కచ్చేరిలో శ్రీయుతులు కె. లక్ష్మీనారాయణశాస్త్రి ఫిడేలు, దండమూడి రామమోహనరావు మృదంగం, అన్నవరపు గోపాలం ఘటం వాయించి అపూర్వ శోభను సమకూర్చారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, మే 11:

శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

తెల్ల జొన్నలు	83—85
పసుపు జొన్నలు	58—60
పచ్చ జొన్నలు	62—64
కందులు	350—355
పండులు	108—112
ఎర్రకందులు	105—108
పెసలు	100—112
మినుములు	100—110
శనగలు	106—108
ఉలవలు	46—47
బెల్లము	40—55
నల్లజీలుగు	58—60
తుంబడలు	49—50
మొక్కజొన్నలు	62—65
మిర్చి	450—500
వెంతెపండు	135—200
యెల్లిగడ్డ	100—160
ఉల్లిగడ్డ	25—27
గోధుమలు	95—115
కుసుమలు	134—136
నువ్వులు	200—300

వివాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తమ కుమారుడు చి. నృపేంద్రరావు వివాహ సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో విన్న సాయంత్రం అల్పాహార విందు చేశారు. ఉప ముఖ్యమంత్రి కుమారుడు చి. నృపేంద్రరావుకు, శ్రీ ఐ. వి. చిన్నారావు కుమార్తె సౌ. రాజ్యలక్ష్మికి మే 7వ తేదీన సామర్లకోటలో వైభవంగా వివాహం జరిగింది.

విన్న రాజధానిలో జరిగిన సత్కార విందుకు గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, మంత్రులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలువురు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఇలాతి పలుకు —పెద్దది —

ఆముదాలు	128—129
పెద్ద కందిపప్పు	146—15.
చిన్న కందిపప్పు	133—140
మినప పప్పు	138—144
పెసర పప్పు	136—146
పెసరపప్పు	118—120
పిరిశనగపప్పు	116—118
ధనియాలు	165—215
ఇలాతికాయ	135—150

వెండి ధరలు:

సమ్రాట్ రాఘవులుగారి తంద్రయ్య

1. వెండిధర 1 కిలో 503—00
2. వెండిధర 10గ్రాములు 5—15

మద్రాసు మార్కెట్

మద్రాస్, మే 11 :

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	520—00
వెండి షిల్లర్ ధర 10 గ్రాం.	5—30
లోకల్ సిల్వర్ కిలోగ్రాం	520—00

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం షిల్లరగా	12—25

నగల బంగారం 22 క్యారట్లు

1 గ్రాం షిల్లర

పూనా నగరంలో మతోద్రిక్తత

ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులచే నిషేధాజ్ఞలు జారీ

పూనా, మే 11 పూనా పోలీసు కమిషనర్ ముందుజాగ్రత్త చర్యగా నగరంలో నిషేధాజ్ఞలను జారీ చేశారు.

కమిషనర్ కార్యాలయం వర్గాలలో మత సంబంధమైన ఉద్రిక్తత పెరిగిన దృష్ట్యా ఈ ఉత్తరువు అవసరమైనదని గత రాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ ఉత్తరువు గత రాత్రినుంచి 15 రోజులపాటు అమలులో వుంటుంది. అయిదు గురు, అంతకు మించిన వ్యక్తులు గుమికూడడాన్ని గాని, మారణాయుధాలను, ప్రేలుడు పదార్థములను తీసుకొని వెళ్ళడాన్ని నిషేధించారు.

భివాండి, జలగాం, మహాడ్‌లలో మత కలహాల దృష్ట్యాను, ఎగరింలగీ మతోద్రిక్తత పెరిగిన దృష్ట్యాను నిషేధాజ్ఞలు జారీ అయినట్లు వివరించారు.

జనసంఘం హర్తాళ్ ఉపసంహరణ

బొంబాయి, మే 11: భివాండి, జలగాం, మహాడ్‌లలోని అల్లర్లను గురించి న్యాయ దర్యాప్తు జరిపించాలన్న జనసంఘం ప్రధానమైన కోర్కెను రాష్ట్రప్రభుత్వం చేసిన ప్రకటనతో (న్యాయదర్యాప్తుకు చేసిన ఉత్తరువు,) నెరవేరినందువల్ల రాష్ట్ర వ్యాపిత ప్రదర్శనలకు, హర్తాళ్‌కు పార్టీ ఇచ్చిన పిలుపును ఉపసంహరించుకొనడం జరిగిందని మహారాష్ట్ర జనసంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ వసంతరావు జె. భగవత్ గత రాత్రి ప్రకటించారు.

బ్రోచ్‌లో నిషేధాజ్ఞలు

బరోడా, మే 11: బ్రోచ్‌నగర్‌లోఅయిదుగురు అంతకు మించి గుమి కూడడాన్ని ఆయుధాలను తీసుకొని వెళ్లడాన్ని నిషేధిస్తూ బ్రోచ్ జిల్లా కలెక్టరు ఉత్తరువులు చేసినట్లు ఇక్కడకు వార్త అందింది.

మూడు వందల మంది వ్యక్తులు ఒక హోటల్ ముందు గుమికూడి రాళ్ల వర్షం కురిపించిన దరిమిలా ఈ ఉత్తరువులు జరిగాయి.

—:o:—

ఓరియంటల్ స్కూల్స్ ఇన్స్పెక్టరేట్ కార్యాలయం

విజయవాడ, మే10: ప్రస్తుతం యిక్కడ గాంధినగరంలో వున్న ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఓరియంటల్‌స్కూల్స్, వారి కార్యాలయం ది. 11—5—70 నుండి గవర్నరుపేట శేషాద్రిశాస్త్రి వీధిలో నూతన భవనమందు పని చేస్తుందని ఓరియంటల్ స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. మార్కండేయశర్మ ప్రకటిస్తున్నారు.

మన ప్రబంధాలు వాని విశిష్టత

ఆంధ్ర కళామండలి ఆధ్వర్యాన గోష్ఠి

మద్రాస్, మే 11: 'ప్రబంధము' అనేదాన్ని నిర్వచించలేము. సంస్కృతంలో వ్యాకరణంతోపాటు నాటకాలు, కావ్యాలు ప్రబంధం క్రిందకువస్తాయి. తెలుగులో ప్రబంధం క్రిందకు ఏదో ఒక ప్రక్రియను మాత్రం తీసుకున్నట్లు కనిపిస్తుంది. అని శ్రీ [illegible] దక్షిణ రైల్వే ఆంధ్ర కళామండలివారు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ శ్రీ డి. చిన్నకృష్ణయ్య గారు చెప్పారు.

దక్షిణ రైల్వే హెడ్‌క్వార్టర్సు కాన్టీన్ హాల్లో జరిగినసభకు శ్రీ పి. గణపతి శాస్త్రి అధ్యక్షత వహించారు. కార్యక్రమం శ్రీమతి విజయ గారిచే ప్రార్థనతో ప్రారంభం అయింది. ప్రారంభంలో మండలి అధ్యక్షులు శ్రీ పి. వెంకటేశ్వర్లు సభ్యులకు స్వాగతం చెప్పి సభాధ్యక్షుని, వక్తను పరిచయంచేశారు.

శ్రీ డి చిన్నకృష్ణయ్యగారు 'మన చరిత్ర' గురించి మాట్లాడుతూ ఆ గ్రంథంలోని పాగములను, భాగవత తీరును విడమర్చి వివరించేశారు. ప్రబంధాలను పరిశీలించినప్పుడు ఎంతవరకు ఇంపుగా వున్నదనేది ప్రధానమని ఆయన అన్నారు. మన చరిత్ర ఇంపైన కథ వ్రాయవలసిందిగా కృష్ణదేవరాయల కోర్కెపైన వ్రాసిన గ్రంథమని, అలసాని పెద్దన్నగారు ఆ కోరికను మొదటి మాడు ఆశ్వాసాలలోనే నెరవేర్చారని అన్నారు. అందువలన మనుచరిత్రను రెండు అధ్యాయాలుగా విభజించవచ్చనీ, రెండవ అధ్యాయంలో 'ప్రేమత్వం' గూర్చి వుందని ఆయన అన్నారు.

కుమారి జి. లలితగారు 'పారిజాతాపహరణం'గూర్చి మాట్లాడుతూ ఇదిఒక నవ్యకావ్యమని ప్రబోధము, ప్రయోజనంకొరకు వ్రాసిన ప్రబంధమని అన్నారు. ఈ గ్రంథంలో నందితిమ్మన్న లేక ముక్కు తిమ్మన్న ఆ కాలపు ఆచారాలను, స్త్రీ పురుష స్వభావాలను చక్కగా చిత్రించి కృష్ణదేవరాయలు మనసును మార్చుటకు ఉద్దేశించి చేసిన రచన అయివుంటుందని ఆమె చెప్పారు.

ఆ తరువాత కుమారి, శ్రీ తిరువతయ్య, శ్రీ కృష్ణమూర్తి పద్యపఠనము, లలితగానంతో పద్యన్యాసము ఆనందింపజేశారు.

మండలి కార్యదర్శి శ్రీ వజీర రాజు గారు వందనసమర్పణ చేశారు.

మే 4 వ తేదిన శ్రీశైలంలో అతిరుద్ర దశ చండీయాగంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వారి సతీమణి శ్రీమతి రాఘవమ్మ పాల్గొన్నారు. ఈ చిత్రంలో మంత్రులు తిమ్మారెడ్డి, సాగి సూర్యనారాయణరాజు గార్లను కూడా చూడవచ్చు.

గ్రామీణప్రాంతాలలో ఖాదీ పరిశ్రమ

ఉపాధి కల్పనలో ప్రముఖపాత్ర: మంత్రి శ్రీ జి. సి. వెంకన్న వివరణ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, మే 11: గ్రామీణ ప్రాంతాలలో పనులు లేకుండా ఉన్నవారికి పనులు కల్పిస్తూ ఖాదీపరిశ్రమలు ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నాయని లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జి. సి. వెంకన్న పేర్కొన్నారు.

ఈ పరిశ్రమలో నష్టానికి అవకాశం లేదని ప్రతివారు వారివారి సక్తిని సామర్థ్యాన్నిబట్టి సంపాదించవచ్చునని ఆయన అన్నారు. ఆంధ్ర గ్రామ స్వరాజ్యసంఘం ప్రాంతీయసిబ్బంది సమావేశంలో ఆయన ప్రసంగించారు.

పని చేసే రోజువారి రూపాయి కూడా సంపాదించడానికి అవకాశం కనపడని వారు రాయలసీమలో లక్షలాదిమందిఉన్నారని, అందువల్ల ఖాదీ బోర్డు యాజమాన్యం వారు ఉత్పత్తి విభాగాలను ప్రతి గ్రామానికి విస్తరింపచేసి పని కల్పించాలని మంత్రి కోరారు.

ఏన రాష్ట్రంలో తగినంత ప్రత్తి లభిస్తున్నది. వేలాది చేనేత వారు ఉన్నారు. ఈ నూలునే విక్రయించవచ్చు. అయితే ప్రాంతీయ అధికారులు 50 శాతం నూలు బయిట ప్రాంతాలనుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇలా చేయడానికి మారుమూగ్రామాలలో నూలు పడికే ఏర్పాటులు గావిస్తే క్షామ పీడిత ప్రాంతాలలో వేలాది పని వారికి ఉపాధికల్పించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

గ్రామీణప్రాంతాలకు కార్యకలాపాలవిస్తరింపజేసి ఖాదీబోర్డువారు బీదవారికి తోడ్పడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర గ్రామ స్వరాజ్య సంఘం కార్యదర్శి శ్రీ శివరామమూర్తి స్వాగతం చెప్పారు. రాయలసీమలో వేతనాల కింద యిస్తున్న అయిదు లక్షల రూపాయలతో సహా ఆంధ్రలో 22 లక్షల రూపాయలు వేతనాల కింద యిస్తున్నామన్నారు. ఆంధ్రలో సరకు ఉత్పత్తి రు. 120 లక్షల మేరకు కాగా రాయలసీమలోనే రు. 40 లక్షల మేరకు గలదన్నారు. నిల్వలేకుండా మొత్తం సరకును విక్రయించడం జరుగుతుందన్నారు. తమ అవసరం కోసం రాష్ట్రం వెలుపలి ప్రాంతాలలో రు. 40 లక్షల నూలును కొనడం జరుగుతున్నదన్నారు.

మద్రాసు రేవులో రూ 5 కోట్ల సరకు ఎగుమతి కాని పరిస్థితి

రేవు కార్మికుల సమ్మె ఫలితం

మద్రాసు, మే 11 : మద్రాసు వోడరేవులోని కార్మికులు గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ఫలితంగా రేవులో అయిదు కోట్ల రూపాయల విలువయిన సరకుల ఎగుమతి నిలిచి పోయింది.

రేవులో 11 నౌకలు వున్నాయి. రేవు వెలుపల మరి పదినౌకలు లంగరువేసి వున్నాయి. రేవులోని 11 నౌకలలో రెండు నౌకలలో ఆహార ధాన్యాలున్నాయి. వాటిని రేవులో దింపవలసి వున్నది. నాలుగు నౌకలలోకి పొగాకు బేళ్లను ఎక్కించవలసి ఉన్నది. మరి అయిదు నౌకలకు ఇనుప ఖనిజం ఎత్తవలసి ఉంటుంది.

అండమాన్ దీవులకు ప్రయాణికులను, సామానులను తీసుకొని పోయే స్టేట్ ఆఫ్ బొంబాయి నౌక సరకు లేకుండానే వెళ్లిపోవలసి వచ్చింది.

విశ్వశక్తి అనే మరో నౌకను సరకును దిగుమతి చేయడం కోసం కొచిన్‌కు మళ్లించారు. దాదాపు అయిదువేల మంది కార్మికుల సమ్మె మూలంగా రేవులో పని నిలిచి పోవడమే కాకుండా రైలు వ్యాగన్లు తరలింపునకు, గనుల త్రవ్వకానికి కూడా అంతరాయం కలిగింది.

మద్రాసు రేవు నుంచి మామూలుగా రెండు లక్షల టన్నుల ఇనుపఖనిజాన్ని వోడలకు ఎక్కిస్తారు.

కార్మికుల సమ్మె కొనసాగితే మద్రాసులోని కొన్ని పరిశ్రమల సంస్థలు తమ ఉత్పత్తిని కొంత కాలంపాటు నిలుపవలసి ఉంటుంది. మద్రాసు రేవు సంస్థకు రోజు రూ. 2.5 లక్షల నష్టం వస్తోంది. రేవులో నిలిచి ఉండే ఒక్కొక్క వోడకు రోజుకు రూ. 10 వేల నుంచి 20 వేల వరకు చెల్లించాలి.

జీతాల హెచ్చింపు ప్రతిపాదనలు: జీవితభీమా సంస్థ ఉద్యోగుల ప్రతినిధులదృక్పథం

బొంబాయి, మే 11:— కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ ఆర్. కె. ఖడిల్కర్ ప్రకటించిన ప్రతిపాదిత ఒప్పందం పరతులు తమ సంఘానికి ఆమోదకరంగా లేవని అఖిల భారత జీవిత భీమా సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సరోజ్ చౌధురి మొన్న ఒక ప్రకటనలో చెప్పారు.

తగాదాకు సంబంధించిన అన్ని సమస్యల పట్ల శ్రీ ఖడిల్కర్ దృక్పథం ప్రతికూలంగా వున్నదని శ్రీ చౌధురి అన్నారు.

అందువలన ఒప్పందానికి రావటానికి సంఘానికి అసాధ్యం అవుతుంది. ఈ ప్రతిపదికపై ఒప్పందానికి రావటానికి సాధ్యం కాదని మంత్రి, ఎల్. ఐ. సి. చైర్మన్‌కు సుస్పష్టం చేయబడింది అని కూడా ఆ ప్రకటనలో వుంది.

(1) పరుచూనాలను బ్యాంకు ఉద్యోగుల స్థాయికి తీసుకొనిరావటం (2) ఒప్పందం 1967 జనవరి 1 నుండి అమలు కావాలనేది సంఘం వారి కోర్కెలలో వున్నాయి.

జీవిత భీమా సంస్థ ప్రతినిధులలో మొన్న ఇక్కడ ముగిసిన చర్చల దృష్ట్యా పరిస్థితిని సమీక్షించటానికి మే 18, 19 తేదీలలో న్యూఢిల్లీలో కార్యవర్గం సమావేశం అవుతుందని అఖిలభారత ఇన్సూరెన్సు ఉద్యోగుల సంఘం ప్రకటించింది. ఈ సంఘానికి ఎల్. ఐ. సి. ఉద్యోగులలో 85 శాతం మద్దతు ఉందని అంటారు.

ఒప్పందం షరతులు 1969 ఏప్రిల్ నుండి అమలు జరుగుతాయని, నాలుగు సంవత్సరాల వరకు అమలులో ఉంటాయని కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ ఖడిల్కర్ యల్. ఐ.సి. యాజమాన్యము, గుమాస్తాలు సబార్డినేట్ సిబ్బంది మధ్య సంప్రదింపుల అనంతరం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు. (ఒప్పందం పైన ఇంకా సంతకాలు అవలేదు. పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ ఖడిల్కర్ ప్రకటనను వివరిస్తూ చేసిన ప్రకటనలో ఎల్. ఐ. సి. ఈ విషయాన్ని విశదం చేసి వుంది)

ప్రస్తుతం జాతీయ కార్మిక ట్రిబ్యునల్ ముందు వున్న కార్మిక తగాదాను పరిష్కరించటానికి ఉద్దేశించిన ఒప్పందం షరతులు క్రింద దాదాపు 41 వేల మంది సూపర్వైజరి గతి నాల్గవ తరగతి ఉద్యోగులు సరాసరి రు. 4.78 కోట్ల వరకు లభిస్తుంది.

ఒప్పందానికి రావటంలో సాధ్యమైనన్ని చిక్కులను తొలగించటానికి తాము యత్నించినట్లు జీవితభీమాసంస్థ అధ్యక్షుడు చెప్పారు. ఉదాహరణకు ప్రయోజనాలు చెమరుపై గల నిర్బంధాలు ఉన్న సమయంలో ఉద్యోగులు ఏదైనా చెమరు కోవచ్చని చెప్పారు.

ఈ దేశంలో సాధ్యమైనన్ని ఎక్కువ గృహాలకు సాంఘిక భద్రతను చేకూర్చటమే ఎల్. ఐ. సి. లక్ష్యమనీ, అన్ని తరగతులవారికి సాంఘిక భద్రత చేకూర్చటం గ్రూపు ఇన్సూరెన్సు పథకాల ద్వారా చౌకగా సమకూర్చటం సాధ్యం అనీ శ్రీ టి. ఎ. పాయ్ అన్నారు. జాలర్లను, రైతులను సహకార సంఘాల ద్వారానూ, ఉద్యోగులను వారి యజమానులు లేదా కార్మికులను ఈ పథకం క్రిందకు తీసుకొని రావచ్చని ఆయన అన్నారు.

ఉద్యోగులకు గృహవసతి కల్పించేందుకు ప్రతి సంవత్సరం కోటి రూపాయలు కేటాయించాలని గత సమావేశంలో ఎల్. ఐ. సి. బోర్డు నిర్ణయించిందనీ, అద్దె మామూలుగా వసూలు చేసే దానికంటె తక్కువగా ఉండగలదని అధ్యక్షుడు చెప్పారు.

ఆటోమేషన్ విషయమై వెంకట్రామన్ సంఘం నివేదిక వచ్చే వరకు వేచి ఉండాలని నిశ్చయించి వున్నట్లు శ్రీ పాయ్ తెలియజేశారు.

(పేజీ 5 కాలంలో తరువాయి)

త్యాగ్ దళాలు మరి అయిదు నెలలవరకు దాడులకు ఉపక్రమించక పోవచ్చునని, వర్షాకాలం రానుండడమే ఇందుకు కారణమని సైనిక వర్గాలవారు భావిస్తున్నారు.

గత మూడు రోజులలో సుమారు 6757 రైఫిళ్లు, 1232 భారీ ఆయుధాలు, 1652 టన్నుల బియ్యం, 12 టన్నుల ఆయుధాలు 864, టన్నుల మందుగుండు సామగ్రి 130 శకటాలు, 1582 గ్యాలన్ల పెట్రోలు అమెరికా దళాలకు పట్టుబడినట్లు ప్రకటించబడింది.

వియత్కాంగ్ దళాలు కొన్ని నౌకలలో నాంఫెన్ సైన్యపు నెళ్ళి వుంటాయని దక్షిణ వియత్నాం సైనిక వర్గాల వారు చెప్పారు.

నీక్‌లువాంగ్ రేవు ప్రాంతంనుంచి వియత్కాంగ్ దళాలు రెండు రోజుల క్రితమే (రెండు బెటాలియన్లు) ఉపసంహరించుకుని వుంటాయని దక్షిణ వియత్నామ్ సైన్యాధికారి ఎన్‌గోజా పేర్కొన్నారు.

వియత్కాంగ్ విముక్తి దళాల వార్తా సంస్థ 'గైఫాంగ్' నిన్న ఒక ప్రకటన చేస్తూ అమెరికా, దక్షిణ వియత్నామ్ దళాలు నాంఫెన్‌కు వెళ్ళడం 'బాహాటంగా యుద్ధాన్ని విస్తరించే చర్య' కాగలదని పేర్కొన్నది.

పునర్నిర్మాణ నిధుల ద్వారా కలిగే ఫలితాలకు అమెరికాయే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందని, ఇండో—చైనాలో పరిస్థితి మరింత తీవ్రతరం కాగలదని 'గైఫాంగ్' పేర్కొన్నది.

మెకాంగ్‌నది సైబుయితిప్రాంతం కంబోడియా దళాల వశం

నీక్‌లువాంగ్ రేవు స్వాధీనం ఫలితం

దక్షిణదిశగా వియత్కాంగ్‌ల పలాయనం

నాంఫేన్, మే 11 :

నిన్న నీక్‌లువాంగ్ రేవును అమెరికా, దక్షిణ వియత్నామ్ సైనిక దళాలు ఆక్రమించుకోనడంతో నాంఫేన్‌కు నైఋతిగా 35 మైళ్ళ దూరంలో మెకాంగ్ నదికి ఎడ్డివూపుగల ప్రాంతం యావత్తు ఇప్పుడు కంబోడియా ప్రభుత్వ దళాల అధీనం క్రిందకు వచ్చిందని కంబోడియా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

దక్షిణవియత్నామ్ దళాలు, అమెరికా దళాలు అమెరికన్ బాంబర్ విమానాలు, హెలికాప్టర్లు, యుద్ధ నౌకల సహాయంతో మొన్న సాయంత్రానికి నీక్‌లువాంగ్ రేవు సమీపానికి చేరుకున్నాయి. నిన్న కంబోడియా దళాలతో సంబంధాలు నెలకొల్పుకున్నవి. మెకాంగ్‌నదిలో అమెరికా, దక్షిణ వియత్నామ్ యుద్ధనౌకలు నాంఫేన్ వరకు స్వేచ్ఛగా ప్రయాణం చేయడానికి ఇప్పుడు నీలు కలిగింది. దక్షిణ వియత్నామ్ దళాలు ఈ ప్రాంతంలో నిర్బంధితులై వున్న 61 మంది కంబోడియా సైనికులను విడిపించారు.

దక్షిణ వియత్నామ్ నౌకాదళం కెప్టెన్ గుయెన్‌వాన్‌థాంగ్ ఒక ప్రకటన చేస్తూ మెకాంగ్ నది తీరాల వెంబడి గ్రామాలలో నివసించే వియత్నామీలను పడవలలో దక్షిణ వియత్నామ్‌కు తరలించడం జరిగిందని, వీరిలో 1200 మంది అప్పుడే దక్షిణ వియత్నామ్‌లోని కాపోలాన్ రేవు చేరుకున్నారని తెలియజేశారు.

నీక్‌లువాంగ్ చేరిన అమెరికా దళాలు, సైనిక సలహాదారులు నిక్సన్ ఉత్తర్వుల మేరకు దక్షిణ వియత్నామ్ సరిహద్దుల నుంచి 21.7 మైళ్ళ దూరం మించి పోలేదని ఆయన చెప్పారు.

నీక్‌లువాంగ్ నుంచి వియత్కాంగ్‌ల పలాయనం

నీక్‌లువాంగ్, మే 11: మెకాంగ్ నది డెల్టాలోని నీక్‌లువాంగ్ రేవును అమెరికా, దక్షిణ వియత్నామ్ దళాలు మొన్న రాత్రి స్వాధీనపర్చుకున్న తర్వాత నాంఫేన్‌నుంచి బయలుదేరిన కంబోడియా ప్రభుత్వ దళాల వచ్చి నిన్న కలుసుకున్నవి.

వియత్కాంగ్ దళాలు ఈ రేవును విడిచిపెట్టిపోతూ రహదారిని మందు గనులతో ప్రేల్చి వేసినందున, చెట్లను నరికి అడ్డంగా వేసినందున, వంతెనలు ప్రేల్చి వేసినందున కంబోడియా ప్రభుత్వ దళాలు అమెరికా దళాలను కలుసుకోనడం అయిదు గంటలు ఆలస్యమైంది.

ఇదిలావుండగా 5 వేల మంది చొప్పున రెండు సైగాన్ దళాలు మెకాంగ్ నది తీరం వెంబడి వస్తున్నాయి. నదిలో 50 యుద్ధ నౌకలు వస్తున్నాయి. వీటిలో 30అమెరికన్ యుద్ధ నౌకలు.

మెకాంగ్ నది తూర్పు తీరానగల వియత్కాంగ్ స్థావరాలను ధ్వంసం చేశామని సైగాన్ దళాల కమాండర్ జనరల్ఎన్‌గోజా చెప్పారు.

నిన్న నీక్‌లువాంగ్ ప్రాంతంలోని శత్రు స్థావరాలపై అమెరికా హెలికాప్టర్లు అగ్ని వర్షం కురిపించాయని, ఆ తర్వాత దక్షిణ వియత్నామ్ దళాలు వచ్చి నీక్ లువాంగ్ రేవును ఆక్రమించుకున్నవని ఆయన చెప్పారు. ఈ రేవును ఆక్రమించుకున్నందున అమెరికా యుద్ధనౌకలు, నాంఫేన్ వరకు వెళ్ళడం సాధ్యపడుతుంది.

వియత్కాంగ్ దళాలు వెడుతూ రోడ్ల మీద పెట్టిన మందుపాతరలు ప్రేలినప్పుడు కంబోడియా కమాండర్ సహా కొంతమంది గాయపడ్డారు.

నీక్‌లువాంగ్ రేవును వియత్కాంగ్ దళాలు ఈ నెల మూడవతేదీన ఆక్రమించుకుని మొన్న విడిచి వెళ్ళి పోయాయి. వియత్కాంగ్ దళాలు నీక్‌లువాంగ్‌ను విడిచి పెట్టి దక్షిణంగా వెళ్ళి పోయి వుండవచ్చునని భావిస్తున్నారు.

దక్షిణ వియత్నామ్‌లో వియత్కాంగ్ దళాలు అయిదు హెలికాప్టర్లను కూల్చివేయగా 18 మంది అమెరికా సైనికులు మరణించారని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కంబోడియాలో పురోగమిస్తున్న అమెరికా దళాలకు ఇండో—చైనా యుద్ధంలో ఇంతవరకు ఎన్నడూ పట్టుబడ నంత పెద్ద సంఖ్యలో ఆయుధ సామగ్రి పట్టుబడినట్లు ప్రకటించారు.

కంబోడియా దక్షిణ రాష్ట్రాలలో వియ

(మిగతా 5 కాలంలో

కృతజ్ఞతలు

యీ నెల 7వ తేదీన మా కుమారుడు

చి॥ భూపతి రాయుడుకు

కపిలేశ్వరపురం వాస్తవ్యులు శ్రీమండవ పాపారావుగారి కుమార్తె

చి॥ సౌ॥ ఉమా రాణితో

జరిగిన వివాహమహోత్సవశుభ సమయమున మా ఆహ్వానాన్ని మన్నించి స్వయంగా విచ్చేసి ఏధూవరుల నాశీర్వదించిన, శుభాకాంక్షలు అందజేసిన పెద్దలకు, బంధుమిత్రులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు.

ఇట్లు

పిన్నమనేని వెంకట కుటుంబరావు.

అన్నపూర్ణమ్మ.

వరుడు — చి॥ భూపతి రాయుడు

వధువు — చి॥ సౌ॥ ఉమా రాణి

ఉషతో మీ జీవితాంతం గడపండి



ఉషాటా ఉషా వంకాలు వాడేవారి సంఖ్య పెరిగిపోతుంది

ఏమంటే

ఉషావల్ల ఖర్చు కల్పివస్తుంది,
చూడ ముచటగా వుంటుంది, తిరుగుతున్నట్టే తెలియదు, బాగా పనిచేస్తుంది,
ఉషా బ్రహ్మాండంగా అమ్మబడుతున్న భారత దేశపు వంకా.

ఉషా నే కొనుకోండి—దాన్నిమించిన వంకాలేదు.

Ram-JE 8/70

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. NageswaraRao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226